316025

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులు చెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS WEDNESDAY, 29-3-1944 No 301

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్నబజార్, పి. టి. మద్రాసు.

భారతశాసనసభ ఆర్థికబిల్లును తిరస్కరించింది

రాజప్రతినిధి సిఫారసును కూడ నిరాకరించెను

'ప్రాతినిధ్య, బాధ్యత, విరహితమైన ఈప్రభుత్వాన్ని ఎదిరిస్తూనేఉంటాం'

—లియాఖత్ ఆలిఖాన్.

వైకంఇచ్చేవారు, ఖర్చుపెట్టేవారు ఒకరుగానే ఉండాలని దేశాయ్

న్యూఢిల్లీ, మార్చి 28: నిన్న మధ్యాహ్నం భారతశాసనసభ ఆర్థికబిల్లును త్రోసివేసింది. ప్రతికూల పక్షానికి 56, ప్రభుత్వపక్షానికి 55వోట్లు వచ్చినవి. సర్దార్ శాంతసింగ్‌గారు తమ పక్షాన్ని వదలి ప్రతికూలపక్షంతో వోటుచేయకపోతే వ్యవహారం తలక్రిందు లయ్యేది. రాజప్రతినిధి సిఫార్సుతో తిరిగి అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన ఆర్థికబిల్లు 11 వోట్లు మెజారిటీతో నిరాకరింపబడింది.

శాసనసభలో విరిధపక్ష నాయకులు చర్చను ముగించుకూ వుంటే లాబీల్లో పార్టీ విప్‌లు తీవ్రంగా వోట్ల కేన్వాసింగ్ చేస్తూ వున్నారు. ఎటూ నిర్ధారణచేసుకోకుండా తటాపటాయిస్తూ వున్నవారిని మరల్చడానికి ప్రతికూలపక్షములు గట్టి ప్రయత్నం చేసినవి.. ఇంత జరిగినా ముస్లింలీగుసభ్యులు ఉమ్రా ఆలీషాగారు వోటింగుసమయానికి హాజరు కాలేదు.

నీలంబూర్, అజోధ్య, డుమ్రా రాజాలనూ, శ్రీమతి రేణుకారేను, తమ కనుకూలంగా వోటుచేయించుకోడానికి పిలిపించాలని ప్రభుత్వం చేసినప్రయత్నాలన్నీ విఫలమైనవి. యన్. యం. జోషీ, హన్సేన్ భాయ్ లాజీగార్లను తమపక్షానికు తిప్పుకోవాలని ప్రభుత్వపక్షం చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. వీరిద్దరూ తటస్థంగానే వుండిపోయారు.

వోటువివరాలు:

ప్రతికూలపక్షం తరపున వోటుచేసిన 56 మందిలో కాంగ్రెసుసభ్యులు 24 గురు, ముస్లింలీగువారు 19 మంది, ఒక స్వతంత్ర పక్షీయుడు, సర్దార్ శాంతసింగు, కాశ్మీర్‌గార్లు గలరు.

ఆర్థికబిల్లుకు అనుకూలంగా వోటుచేసిన వారిలో 21 మంది అధికారవర్గములు, 16 మంది అనధికార నామినేటెడ్ సభ్యులు, జమ్నాదాసుమెహతా అనుయాయులు 4 గురు, భోయ్‌పరమానంద్, సర్ కవాస్జీ జహంగీర్, చంద్రావర్కర్, సర్ అబ్దుల్ ఘజ్నవీ మున్నగువారూ, యూరపియన్ పక్షంవారూ ఉన్నారు.

ప్రేక్షకస్థానాలు క్రిక్కిరిసియున్నవి. ఈ మధ్య ఇంతమంది ప్రేక్షకులు ఏరోజూ రాలేదు.

ప్రేక్షకులు :

గౌరవ ప్రేక్షకుల గ్యాలరీలో శ్రీమతి సరోజినీనాయుడు, విజయలక్ష్మిపండిట్, డా॥ బి. సి. రాయి, సైనా కమీషనరు, ఆస్ట్రేలియాహైకమీషనరు హాజరైనారు మధ్యాహ్నం సమావేశానికి గవర్నరు జనరల్ సతీసమేతుడై హాజరైంది.

నేటి చర్చ అంత ఉన్నతశ్రేణిలో జరిగింది. భూలాభాయిదేశాయి, నవాబ్జాదా లియాఖత్ ఆలీఖాన్‌గార్లిద్దరూ మహోజ్జ్వలోపన్యాసముల గావించినారు. తమ గొప్ప సంప్రదాయాలను నిలబెట్టినారు.



శ్రీ భూలాభాయి దేశాయి

నేటిప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని పొందియుండలేదనీ, ప్రభుత్వం వాంఛించే సహకారం కేవలం బానిసలనుండీ, అనుయాయులనుండీ గ్రహించు సహకారమే ననీ, ఇద్దరునాయకులు ఖండితంగా ప్రకటించారి.

బ్రిటిషుప్రభుత్వం గావించిన సూచనలు అన్నీ కాలాలని ఏపక్షమూ అంగీకరింపజాలనట్టి ధోరణిలో చేయబడినవని లియాఖత్ ఆలీఖాన్‌గారన్నారు.

"కాంగ్రెసు చెడ్డది అని కానీపు అనుకుందాం. మరి మిగిలిన పక్షాలు, సహకారం చేస్తామంటున్నవిగదా, సంగతి ఏమిటి?" అని లియాఖత్‌గారు నిర్మొగమాటంగా ప్రభుత్వాన్ని అడిగారు.

జాతీయప్రభుత్వం ఏర్పాటు అయినప్పుడే యుద్ధకార్యములందు సహకారం చేయగలమని కాంగ్రెసు పార్టీ నాయకులు భూలాభాయ్‌గారన్నారు. తాము సూచించిన జాతీయప్రభుత్వం ఏకొక్క పార్టీకి సంబంధించింది కాదనీ, అందులో అన్ని పార్టీలవారికీ ప్రాతినిధ్యం ఉంటుందనీ అన్నారు. కాంగ్రెసు ఇప్పటికిన్నీ ఇదే అభిప్రాయంలో వుందన్నారు.

చర్చను ముగించుకూ, ఆర్థికసభ్యులు రెయిస్మన్‌గారూ కాంగ్రెస్, లీగ్ ఐక్యం రాజ్యాంగసమస్యాపరిష్కారాని కుపకరిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

అంతట చర్చ ముగిసింది. వోట్లు గైకొనబడినవి.

చిన్న తమాషా :

వోటింగ్ అప్పుడు చిన్న తమాషా జరిగింది.

ఆహారశాఖాసభ్యులు సర్ జె. పి. శ్రీవాస్తవగారు ఏదో పరధ్యానంగా ప్రతికూలపక్షంలాబీలోకి నడవబోయారు. ఇతర ప్రభుత్వ సభ్యులు ఆయన్ను వెంటనే తమ లాబీలోకి లాక్కుపోయారు.

నేడు తిరిగి ఆర్థికబిల్లు రాజప్రతినిధిచే సిఫార్సుచేయబడి కొత్తరూపంలో అసెంబ్లీయందు ప్రవేశపెట్టిరి. కాని దానిని కూడా అసెంబ్లీ తిరస్కరించింది. ప్రభుత్వానికి 45 ప్రతికూలపక్షానికి 56 వోట్లు వచ్చినవి.

ఆర్థికబిల్లుపై అసెంబ్లీచర్చ పూర్తివివరాలు 2 వ పేజీలో

మిత్రమండలి రహస్య ఆయుధం

సిసిలీలో విజయమును సాధించుటకు మిత్రసేనలు మొట్టమొదటి దఫా తమ రహస్యాయుధము నువయోగించినవి. ఇది "విషవ్ పిరంగి". దీని ప్రయోగ ఫలితాలను ఒక చిత్రకారుడిలా చిత్రించాడు.

ఇటలీ యుద్ధతీవ్రత

కాసినోలో నాజీల ప్రతిఘటన

ఉభయపక్షములకు హెచ్చునష్టాలు

లండన్, మార్చి 27: "ఉత్తమరక్షణ ఏర్పాట్లుచేసికొని ప్రశస్తమైన సైనికవ్యూహములు జరపటానికి మిక్కిలి అనువైనస్థలం కాసినో పట్టణమని 80 ఏండ్లనాటి ఇటాలియను సైనికగ్రంథాలు తెలిపియున్నది. ఆ పట్టణమును యింకా తమ ఆధీనముననే యుంచుకొనియున్న జర్మను సేనలు ఆపద్ధతులనే నేటికి అవలంబిస్తున్నవి."

అని కాసినోలోని పంచమసేనతో యుండే రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

'జర్మను లాపట్టణమును తమ్మ అధీనమునుంచుకొనియుండు లేగాక వారుగానిస్తున్న తిరుగుదాడుల ఉద్దేశం చూస్తే పంచమసేన ఆపట్టణములో ఆక్రమించుకొన్న స్థలముల నుండి దానిని తిరిగి తరిమివేసే అవకాశం లేకపోలేదని శత్రువు తలచుచుండవచ్చునని తోచుచున్నది.

మిత్రసేనలకంటె జర్మనులకు అపారనష్టాలు కలిగెను. ఇంతేగా నష్టాలు పొందుటకైనికావచరముల బట్టిగాని యుద్ధవ్యూహం బట్టిగాని న్యాయమని తోచదు. యుద్ధవ్యూహానికి కీలకస్థల మనే ప్రాముఖ్యత యిపుడు కాసినోకు లేదు. మధ్య ఇటలీలో కాసినో వంటి కీలకస్థానములు డజన్లకొద్దిగలవు. పంచమసేన వాటి నన్నిటిని జయించవలసియున్నది. వెనుకభాగాలలో గల రక్షణాలను దిట్ట మొనర్చుకొనే వరకును జర్మనులు యీ స్థలమున మొండిపట్టుదలతో పోరాడుతూ సాధ్యమైనంత కాలము మిత్రసేనను అడ్డగింతురు.

కాసినో పోరాటం నిజముగా పరువు నిలుపుకొనేందుకు జరుగుచున్నది. లిరిలో యకు పోయే త్రోవను యీ కాసినో రక్షణలు సుళ్ళూరు ఆనకట్టులాగా ఎనిమిది వారాలనుండి మిత్రసేన ఉధృతమును అడ్డుచున్నవి.

జర్మనులు సొరంగాలు గుహలు మున్నగు స్థలాలనుండి బయటికి వచ్చి మిత్రసేనలకు తీవ్రప్రతిఘటన నొసగసాగిరి. ప్రధానసైన్యం ఆ నగరం చేరుకొనేవరకు ఆకాశచ్ఛత్రయోధులు అతిసాహసంతో యుద్ధం చేస్తూ ఆ స్థలమును కాపాడి మిత్రసేన వ్యూహము నిరుపయోగ మొనర్చిరి.'

ఆంజియోలోని ఒక అమెరికను డివిజను ఆసుపత్రిమీద ఆదివారంరాత్రి జర్మను ఫిరంగులు 30 గుండ్లను ప్రేల్చెను. అయిదుగురు సైనికులు మరణించిరి. 11 మంది గాయపడిరి.

టిటోసేనాని యుగోస్లేవియా జాతీయసంఘం అంగీకరించవలెనని మిత్రనాయకులకు విజ్ఞప్తి

లండన్, మార్చి 27:

మూడు సంవత్సరముల క్రితం యుగోస్లేవియాలో ప్రారంభమైన తిరుగుబాటు జ్ఞాపకార్థమై నేటిదినం ఇచ్చట స్లావుజాతివారు ఒక సమావేశం జరిపిరి- మార్షలు టిటోగారిచే స్థాపింపబడిన యుగోస్లావియా జాతీయ సంఘము యుగోస్లేవియా దేశపు ప్రతినిధి సంఘముగ పరిగణింపవలెనని కోరుచు ప్రెసిడెంటు రూజ్‌వెల్టు మార్షలు స్టాలిన్ చర్చిలుగార్లకు విజ్ఞప్తులు పంపబడెను. ఇంగ్లాండులోనున్న యుగోస్లేవియా ప్రభుత్వం యుగోస్లేవియా ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరచుటలేదనియు, యుగోస్లేవియాలో జరుగుచున్న స్వాతంత్ర్య పోరాటానికి యీ ప్రభుత్వం ప్రతికూలంగ వున్నదనియు, ఆవర్గంలోని యుద్ధశాఖామంత్రి దేశంపై దండెత్తి వచ్చిన వారికి కొన్ని విషయాలలో సహకారం గావించుచున్నారనియు ఈ కారణాలవల్ల ఈ ప్రభుత్వోద్గర్గంతో మిత్రరాజ్యాలు సంబంధం తెంచుకోవలెనని ఈ విజ్ఞప్తియందు కోరబడెను.

S. S. S.
అక్కడే సాధు పొరబడ్డాడు !
"నేడు చేయదగినపనిని రేపటికి వాయిదా వేయవద్దు."
అని చెప్పాడు. అదే తప్పు
నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు
నేడే కొనండి
"ఖర్చుపెట్టడం" మాత్రం—వరకు వాయిదా వేసివుంచండి.
AAS S. S. S 23



నాజీసేనల క్లిష్టస్థితి

బుకోవినాలో జూకావుసేనలు

దక్షిణరష్యారంగంలో సోవియట్ విజయము

మాస్కో, మార్చి 27: కమెంట్సు పొడొలస్కి నగరం రష్యాసేనల వశమైనదని ప్రకటింపబడినది.

మార్షలు జుకోవుసేనలు బుకోలినారాష్ట్రంలో ప్రవేశించినవనియు, కార్పేతియను కనుమల ద్వారా హంగేరికి పోవుమార్గం సమీపించుచున్నదనియు యుద్ధరంగములనుండి వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది.

నీస్టరునది ప్రాంతాన ప్రాస్కురావుకు 60 మైళ్లు దక్షిణమునను నీస్టరునదికి 10 మైళ్లు ఉత్తరమునను వున్న ప్రధానశత్రుకేంద్రము కమెంట్సుపొడొలస్కి రష్యనుల వశమైనట్లు ప్రకటింపబడినది. ప్రాస్కురావుకు దక్షిణప్రాంతాన మార్షలజుకోవు, మార్షలు కొనేవుసేనలమధ్య చిక్కుకొనియున్న జర్మను సేనలు, ఈ నగరపు పతనముకల్ల తప్పించుకొనుటకు దారిలేని స్థితికి వచ్చినవి.

కమెంట్సుపొడొలస్కికి పశ్చిమంగ దావాపు 50 మైళ్లు దూరమునున్న సర్నాటి నగరానికి అపాయం అధికమైనది. ఈ నగరానికి ఉత్తరపు దిక్కున మూడుమైళ్లు దూరంలో వున్న సిడుసురనగరం రష్యాసేనల వశమైనట్లు నేటి వార్తలు తెలుపుచున్నవి. ఈ నగరం బుకోవినారాష్ట్రంలో వున్నది. 1939 వ సంవత్సరంలో రుమేనియారాజ్యంలో చేరిన ఈ రాష్ట్రాన్ని రుమేనియాప్రభుత్వంవారు

2 వ పేజీ చూడుడు

కాకినాడ మునిసిపాలిటీలో ప్రతిష్టంభనము

3. కోరంలేక సమావేశం వాయిదాపడింది

కాకినాడ, మార్చి 28:

రివిన్యూ డివిజనల్ ఆఫీసరుగారి అధ్యక్షతను స్థానిక పురపాలకసంఘ సభ్యుల సమావేశం నిన్న సాయంత్రం రాజీనామా ఇచ్చిన పైడా వెంకటనారాయణగారి స్థానానికి మరో చైర్మెన్‌ను ఎన్నుకొనుటకు జరిగింది. 9 మంది సభ్యులు మాత్రమే హాజరైనారు. సమావేశం ప్రారంభింపబడవలసిన కాలం తరువాత 35 నిమిషాలకు ఒక సభ్యులు కోరంలేనందున మీటింగు వాయిదా వేయవలసిందని సూచించారు. ఆ ప్రకారమే సమావేశము వాయిదా వేయబడింది.

కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ వున్నంగున పురపాలక సంఘంలో ప్రతిష్టంభనం ఏర్పడగలదని తెలుచుచున్నారు. స్వ. వి.

"గాంధిజీనివదలి ప్రతిష్టంభనతొలగించండి"

రాజప్రతినిధికి భారతపత్రికాసంపాదకుల విజ్ఞప్తి

బొంబాయి, మార్చి 28:

ప్రస్తుత రాజకీయప్రతిష్టంభనమును అంతమొందించుటకుగాను గాంధి మహాత్ముని, ఇతరనాయకులను విడుదలచేయవలెను. ప్రజాప్రతినిధులతో కూడిన జాతీయ ప్రభుత్వ మేర్పరుపవలెను అని కోరుచు దేశమునందన్ని ప్రాంతముల పత్రికాసంపాదకులు 112 మంది జనవరి 24 తేదీన రాజప్రతినిధికి విజ్ఞాపనము పంపిరి.

విజ్ఞప్తి పూర్తిపాఠము

దేశములో తీవ్రమైన అసంతృప్తి ప్రబలియున్నదనియు, బ్రిటిషువారి ఉద్దేశ్యములపట్ల అవిశ్వాసము వ్యాపించియున్నదనియు మీ గమనమునకు తెచ్చుట విధియని తలచుచున్నాము. రాజకీయప్రతిష్టంభనము యథాప్రకారముగా నుండుటవల్లను, తిండిమము, ఆహారకొరతయూ లకముగా కొన్ని ప్రాంతముల ప్రజలు దుర్భరకష్టముల ననుభవించుచుండుటవల్లను దేశశాంతికి భద్రతకు తీరనిభంగము వాటిల్లగలదు. రాజకీయ ప్రతిష్టంభనము సంతముచేయుటకును, భారతదేశమును యిప్పటికంటె సమర్థతతో రక్షించుటకును అన్ని పార్టీలవారు సాధ్యమైన దంతయు చేయవలెననితలచుచున్నాము అలస్యమొత్తమాత్రముపనికి రాదు. ఇందుకు మేము సర్వవిధముల తోడ్పడగలము. ప్రభుత్వమువారు గాంధిమహాత్ముని, ఇతర రాజకీయ నాయకులను విడుదలచేయుటత్యవసరము. రాజకీయప్రతిష్టంభనము సంతమొందించి, జాతీయ ప్రజాప్రతినిధిప్రభుత్వస్థాపనకు అన్ని పక్షములవారు తోడ్పడుట కవసరమగు యితర చర్యలను గూడ ప్రభుత్వమువారు గైకొనుటత్యవసరము." యు. ప్రె.

జపానుదాడి తీవ్రత

శత్రువును తరుముటకు మిత్రసేనల ప్రయత్నం

న్యూఢిల్లీ, మార్చి 28:—టిడిం యిఫాల్ రోడునుండి జపానుసేనలను తరిమివేయు యుద్ధచర్యలు సంతృప్తికరముగా సాగుచున్నవి.

పాలెల్‌టామురోడు సమీపమున మనసేనలు ఒకస్థలమునుండి ఒక శత్రుసైనికజట్టును తరిమివేసెను. శత్రుఫిరంగులు కొంత తీవ్రంగా కాల్చబడెను. ఈప్రాంతంలో ఒక శత్రుతాకిడిని మనవారు తిరుగగొట్టిరి.

సోగ్రూకొండలలో ఉక్రుల్ ప్రాంతమున జపానుసేనల ఒత్తిడి ఎక్కువయ్యెను. శత్రుసేనలు పట్టుదలతో తీవ్రదాడులు సాగిస్తున్నవి.

ఉత్తర బర్మాలో మోగాంగ్ దావున నుండు కాంగ్లాయాంగ్ గ్రామాన్ని చైనా సేనలు ఆక్రమించినవి. అ. ప్రె.



టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లాబోర్డు తా॥ రోడ్డు పనులకు సంబంధించిన మెయింటెనెన్సు పనులకు 1944-45 సం॥మునకు సీల్డు టెండర్లు తూర్పుగోదావరి జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో ది 10-4-1944 తేదీ సాయంకాలము 4 గంటలవరకు ఆఫీసువున్న రోజులలో పుచ్చుకొనబడును. సదర టెండర్లు జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో ది 11-4-1944 తేదీని పగలు 1 గంటకు తెరవబడును. సదరు టెండర్లుకు సంబంధించిన యితర సంగతులు షరతులు వగైరా సదరు ఆఫీసువద్ద ఆఫీసు వుండే రోజులలో దొరకును.

తూ॥గో॥జి॥బోర్డు యింజనీరు ఆఫీసు
తాడితోట
24-3-1944

కె. రామచంద్రరావు,
L.F. అసిస్టెంటుయింజనీర్
రామచంద్రాపురం, ఇన్‌చార్జి
ఆఫ్ డి॥బోర్డు యింజనీర్.

నోటీసులు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఈరైల్వే తాలూకు బ్రాడ్ అండ్ మీటర్‌గేజి సెక్షనులమీద బండ్లు రాకపోకలలో 1944 ఏప్రిల్ 1 వ తేదీ నుండి కొన్నిమార్పులు గావింపబడును మార్పుచేయబడిన కాలపట్టికలను చూపించు అట్టలు స్టేషనులలో అంటించ బడినవి మార్పులు కలిగిన మైంటేబిల్సు స్టేషనులలో అమ్మబడును.

బెజవాడ డి॥ము॥ కోర్టులో
P. O. S. 261/1943.

వాది:—వెలగా కోటయ్య.
ప్రతివాదులు:—ఉప్పుటూరు రామారావు వగైరాలు.

వోగులూరు కావురస్తులగు యీ సెంబరు దావాలోని 2-వ ప్రతివాది షేకుబుకస్ అనే వుద్దండుసాహెబు 3-వ ప్రతివాది షేకు మహబూబుసాహెబులకు దావా నోటీసు నిమిత్తం యీదావా ది 11-4-44 వ తేదీకి వాయిదా వేయబడినది. ప్రతివాదులకు గల ఆక్షేపణలు సదర తేదీ పనులు 10 గం॥లకు కోర్టువారితో మనవి చేసుకొనవలెను.

శిష్ట్లా వెంకటకృష్ణయ్య,
29-3-44. వాదివకీలు.

సికింద్రాబాదు డి॥ ము॥ కోర్టు
ఒరిజినల్ సూటు నెం. 167 ఆఫ్ 1943

వాది:-కపర్తి బుచ్చయ్య కు॥ వీరయ్య, "కపర్తి బుచ్చయ్య వీరయ్య" అనే జాయింటు కుటుంబ ఫరముకు పెద్ద అండ్ మేనేజరు, సాకార్లు, ప్రొవిజన్ మర్చంట్లు, రెజిమెంటు బజారు, సికింద్రాబాద్

ప్రతివాదులు:-1. మండా శేషయ్య కు॥ వెంకట్రామయ్య, ప్రొప్రయిటర్ కాఫీహోటల్, మెయిన్ బజారు, రాజమండ్రి. 2 మండా నరసింహారావు. సికింద్రాబాదు. 3 మండా కృష్ణమూర్తి. సికింద్రాబాదు.

హెచ్. ఎస్. రు 1213-5-11 లకు క్లయిము

పైన తెలిపిన 1-వ ప్రతివాది మండా వెంకట్రామయ్యకు యిందుమూలమున తెలియజేయున దేమనగా, తనపైనను యితర ప్రతివాదులపైనను వేయబడిన సదరు దావా విచారణకు 11-4-1944 తేదీ వాయిదా వేయబడినది. పై తేదీన 1-వ ప్రతివాది కోర్టుకు స్వయముగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరు కానియెడల, అతని పరోక్షమున దావా పరిష్కరింపబడును.

(అనుమతిని)
సికింద్రాబాదు, 23-3-44
సి. రంగాచారి, ఎం. ఏ, ఎల్‌ఎల్ బి
కె. టి. నరసింహాచారి, బి ఎ, ఎల్‌ఎల్ బి
వాదితరపు ప్లీడర్లు

గర్భనిరోధిని "పోర్లిన్" శాస్త్రీయ గర్భనిరోధకమునకు శ్రేష్ఠమైనది రు 2/8. శాస్త్రానికి రు 6/4. పోస్టేజి ఖర్చు అ 12 గుణములేదని దుజువుపరిస్తే రు 500 బహుమతి. ఋతుస్రావమునకు "రెగ్యులేటర్" (గర్భస్రావపు రిజిష్టర్డు) మె రు 5/2 పోస్టేజి ప్రత్యేకము. ఉత్తరమునకు ఇంగ్లీషులో వ్రాయవలెను.
GANGA PROSAD LABORATORY,
Estd. 1872, Dept. No. 90, DACCA (Bengal)

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B 330, LAHORE.

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర శు॥ పంచమి
1944 సం॥ మార్చి 29 బుధవారం
బు॥-పం ఉ 10-34 లో రా॥2-56వర్జ్యం
సు 4-59 ల 6-35 కు.
శు॥ షష్ఠి మార్చి 30 గురువారం
సు॥ ష ఉ 10-12 మృ రా 1-30 శేష
ష ఉ 8-19 కు.



ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర శు॥ పంచమి
బుధవారము

ప్రభుత్వ పరాజయం

భారతశాసన సభాంగణంమీద ప్రభుత్వం ఇదివరకు ముమ్మార్లు నోడిపోయింది. చిట్టచివరకు ఫైనాన్సు బిల్లును ఏ విధంగానైనా నెగ్గించుకోటానికి భగీరథ ప్రయత్నం చేసింది. కాని ప్రభుత్వంవారి ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. పరాభవం మాత్రం మిగిలింది. 56 మంది ప్రజాప్రతినిధులు కేంద్రసభలో నిన్న ఫైనాన్సు బిల్లును తోసివేసి ప్రస్తుత ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని ఏమాత్రం చూరగొనడం లేదని రూఢి జేశారు. ఒక్కవోటు భేదంతో ప్రజాప్రతినిధులు గెలిచారన్నంత మాత్రాన ఈగెలుపును నామమాత్రంగా పరిగణించటానికి వీలులేదు. కాంగ్రెసు పక్షనాయకులు శ్రీ భులాభాయి దేశాయిగారు చెప్పినట్టు బిల్లుకు అనుకూలంగా వోటుచేసిన వారిలో ఏ నియోజకవర్గం చేతనూ ఎన్నుకొనబడని 37 మంది నామినేటెడు సభ్యులనూ, మంత్రిగాని చెడుకిగాని హామీపాలు ప్రభుత్వపక్షం అవలంబించిన 9 మంది ఐరోపియను సభ్యులనూ మినహాయించినట్లయితే ప్రభుత్వం తరఫున వోటుచేసిన వారు తొమ్మండుగురు మాత్రమే మిగులుతారు. ఇదిగాక, ప్రజాప్రతినిధులపక్షాన వోటుచేయవలసిన సభ్యులను 12 మందిని ప్రభుత్వం సంబంధించి వుంచడంచేత వారు సభలో పాల్గొనటానికి అశక్తులైనారు. వీటన్నిటినిబట్టి యోచించినట్లయితే, ప్రభుత్వంవారికి వాటిల్లిన పరాజయం యొక్క అంతస్సత్త్వం యావత్తూ బోధపడుతుంది. ఇంతలేసి పరాభవాలను దిగమింగి, 'ఏమైన గానీ—మాది చెడని పదవి' అను వైఖరి నవలంబించడం బాధ్యతా విరహితమైనదున భారత ప్రభుత్వానికే చెల్లిపోయింది గాని, నాగరకచిహ్నమైన ప్రజాస్వామిక ప్రభుత్వంలో ఎక్కడైనా పొసగేదేనా?

నిన్న ఫైనాన్సు బిల్లు పైన మాట్లాడిన కాంగ్రెసు, లీగు ప్రతినిధులు దేశాయి, నవాబ్‌జాదాగా గ్లుభయులూ ప్రభుత్వంవారు ప్రజాసహకారాన్ని వాంఛించటంలేదని స్పష్టపరిచారు. దేశాయిగారు స్పష్టీకరించిన కాంగ్రెసు వైఖరిని ఎంతటి ప్రభుత్వపక్షపాతిగానీ అపార్థంజేసుకోటానికి సాధ్యంకాదు. కాంగ్రెసు వైఖరిని గురించి భారత, బిటిషు ప్రభుత్వాలు ఇంటా, బయటా, ప్రపంచమంతటా, ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ దుష్ప్రచారం సాగించి లోకాన్ని మభ్యపరచటానికి ప్రయత్నించడం చేతనూ, దీనికి జవాబుదగిన కాంగ్రెసు నాయకులు యావన్మంది జైళ్లలో నిర్బంధించబడి వుండటం చేతనూ, దేశాయిగారు కాంగ్రెసు యొక్క యథార్థస్థితిని భారతశాసన సభావేదికమీదినించి నిగ్రహంతో ప్రపంచానికి చాటడం సమంజసంగా లేకపోలేదు. కేంద్రంలో వివిధపక్ష ప్రతినిధులతోకూడిన జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పి, దేశరక్షణ బాధ్యతను వారికి వొప్పజెప్పిన మొదట కాంగ్రెసు తనబాధ్యతను నిర్వర్తించటానికి ఎప్పుడూ సంసిద్ధమేనని భులాభాయిదేశాయిగారు స్పష్టపరిచారు. కాని, లీగు నాయకుడు నవాబ్‌జాదాగా దన్నట్టు ప్రభుత్వంవారు 'కాంగ్రెసు వైఖరి అంగీకారయోగ్యం కాదని ఆక్షేపించి, కాంగ్రెసును నిందపాలుజేసి, చట్టవిరుద్ధమయిన సంఘంగా వెలివేశారు.' 'కాంగ్రెసువైఖరిఅంగీకారయోగ్యం కాదన్నారు సరే. తక్కినవారి యొక్క సహకారాన్నయినా ప్రభుత్వం ఆశించిందా' అని లీగునాయకుడు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వంతరఫున సమాధానమే లేకపోయింది కాంగ్రెసు, లీగుప్రతినిధు లడిగిన సునిశితమైన ప్రశ్నలకు ఆర్థికసభ్యుడు నిరుత్తరుడైనాడు. చట్టసంబంధమైన రాజ్యాంగ సాంకేతికాలతో తమకు పరిచయం లేదంటూ, సమాధానం చెప్పకుండా సర్ జెరిమీ రెయిస్‌మన్ గారు చల్లగా కప్పుకున్నారు. కాంగ్రెసు ముస్లిం లీగుపక్షాలు రెండూ ఏకీభవించడం మనకు సంతోష కారణమే సనీ, విరి ఐకమత్యం మరింత అధికమై, ప్రతిష్ఠంభనా పరిష్కారానికి తోడ్పడినట్లయిన, మెజారిటీ లేని పరిపాలనను మూపులపై మోయవలసిన భారం తమకూ, తమ మిత్రులకూ తప్పుతుందన్నారు ఆర్థికసభ్యులు (దేశంలో 'ప్రతిష్టంభనమనేదే' లేదనీ హోం మెంబరు సర్ మాక్సువెల్ గారన్నమాటకు ప్రసంగవశంగా ఆర్థికసభ్యులే సమాధానం చెప్పడం హర్షించదగిందే!)—అధికారాన్ని ప్రజాయత్తం చేసేట్టయితే ఎంతటి స్వార్థత్యాగం చెయ్యటానికైనా తాము సంసిద్ధులమే నని కాంగ్రెసు నాయకు లిదివరకే తమ వుద్దేశం ప్రకటించారు కాని, అధికారం ప్రజల కప్పగించటానికి అడుగడుక్కూ ప్రభుత్వం ఏదో సాకు పెతుకుతూనే వచ్చింది ఈ విషయంలో ప్రభుత్వవైఖరి ఎన్నడూ నిష్కపటంగా లేదు.

హెచ్చు చెలామణిని గురించీ, స్టర్లింగు నిలువలను గురించీ, కొత్త పన్నులను గురించీ ఆర్థికసభ్యుడు చేసిన సమర్థనలలో సారంగానీ, కొత్తగానీ లేదు. పొగాకు మీదా, కక్కలమీదా విధించిన పన్నుల అతిస్వల్పమని ఆర్థికసభ్యుడన్నాడు వేలకువేలు వేతనాలు పుచ్చుకునే బిటిషుఅధికారులకు ఈ పన్నులు అత్యల్పంగా తోచవచ్చు రోజుకు నగటున రెండణాల ఆదాయంచాలని భారతీయుడికి ఈపన్నులు మర్భరంగా తోచడంలో ఆశ్చర్యం లేదు. కాని, ప్రభుత్వంవారి ఆర్థిక విధానాన్ని తీవ్రంగా ఆక్షేపించి చిట్టచివరకు వోట్లివ్వడంలో మాత్రం ప్రభుత్వపక్షం వహించిన జమ్నాదాసు మెహతాప్రభృతుల వైఖరి మాత్రం ఆశ్చర్యకరమేకాదు, అభినందనీయం కూడా.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

మూడుగాలవాటి స్కాలరుషిపు

దక్షిణ ఇండియా చరిత్ర విజ్ఞానపురోగతికోసం ముఖ్యంగా ఆంధ్ర పరిశోధక విద్యార్థులకు సంబంధించిన విషయాలు పరిశోధించుటకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నొక్క "కృష్ణదేవరాయ ఫెలోషిప్" అనుపేరిట స్టాన్లీ సదనగాల రాజాగారు రూ 17,500 ఆంధ్ర విశ్వవిద్యాలయంవారికి యిచ్చిరి. పారితోషికం సంవత్సరానికి రూ 50 ఇవ్వబడును.

ఆర్థికబిల్లు నాలోచించ అసెంబ్లీ నిరాకరణ

ప్రభుత్వవిధానంపై వివిధపక్ష నాయకుల విసురు

చర్చ వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 27:—

ఆర్థికబిల్లు సాయంత్రానికల్లా ముగించెయ్యాలనే సంకల్పంతో ఇవాళ చర్చను చేపట్టనున్నారు.

ఐరోపియపక్ష నాయకుడు సర్ హెన్రీ రిచర్డసన్‌గారు తమ జాతివారు యుద్ధపాల్గొనటంను అదనుగా చేసుకొని అన్యాయంగా లాభాలు గడిస్తున్నారని చేసిన ఆరోపణలు ఆధారరహితమన్నారు.

ఏకీభావం పూనాలి

జాతీయపక్ష నాయకులు డా॥ చెనర్జీగారు కొత్తపన్నులను ఖండించారు. బెంగాల్ క్షామం దైవకల్పితం గాదు చేతులారా బ్రిటిషుప్రభువులు, వారితాబేదార్లు తెచ్చిపెట్టింది. ఇంకా అక్కడి భూమ్యవస్థితులు రాలేదు. బెంగాల్ పునర్నిర్మాణానికి ప్రభుత్వం తయారుచేసిన పథకాన్ని హృదయపూర్వకంగా అమలు జరపాలి. దేశంలో ప్రతిష్టంభన సాగుతూ వుండటం శోచనీయం. ఏకీభావం కుదిరితేనే గాని మనకు స్వేచ్ఛలేదని హాలీ సర్ చెప్పినమాటలు మనకెప్పుడూ ఎంతైనా మనమంతా కలసికట్టుగా వ్యవహరించాలి.

శ్రీబూలాభాయి దేశాయి గంభీర ప్రసంగం

పూర్వధ్యానాలమధ్య లేచి కాంగ్రెసు పక్షనాయకులు శ్రీ బూలాభాయి దేశాయిగారిల్లా చెప్పారు:—గాంధిమహాత్ముని కాంగ్రెసునేతగా సారథిగా వున్నంత కాలం కాంగ్రెసువారు హృదయపూర్వకముగా యుద్ధమత్నాల్లో పాల్గొనారు అనికొందరు మాపై ఖరిని విమర్శించారు అహింసాసందర్భంలో గాంధీమహాత్ముని అభిప్రాయంతో కాంగ్రెసువారు భిన్నాభిప్రాయం వెలిబుచ్చుతూ గానుంచిన తీర్మానాన్ని 8½ ఏండ్లక్రితం ఈ సభవారికి చదివి వినిపించాను మీ మర్మకులు అప్పటి నా యీ మాటలను గమనించవలసిందిగ వేడుకొంటున్నాను. భారతదేశంపైదండయాత్ర వచ్చినపుడు దేశాన్ని రక్షించుకోవడం భారతీయుల ధర్మం. అందుకు ఏమార్గాన్నైనా అవలంబించటానికి జనరీయం ప్రజాస్వామ్యసిద్ధాంతాలపై జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పి, రక్షణను మా చేతుల్లో పెట్టి, మాకు బాధ్యతను వప్పజెప్పితే సహకారం చెయ్యటానికి మేము సిద్ధమేనన్నాం అరొక్కటే మేము పెట్టినమరతు. నాటికీ, నేటికీ గూడా— ఈ మధ్యన యెన్నిసంఘటనలు జరిగినాకూడా— ఆ మాటకే కట్టుపడివున్నాం. త్రికరణశుద్ధితో మే మిప్రతిజ్ఞను పునరుచ్చారణ చేస్తున్నాం. ఇక బడ్జెట గ్రాంటులను మేము ప్రతిఘటించి, నిరాకరించినంతమాత్రాన, మేము యుద్ధాన్ని యుద్ధయత్నాలను కూలద్రోస్తున్నామని మీరన్నామే మీమాటలు చెబుతూన్నంతసరకూ మీ మాటల్లో పస వుండదు.

జాతీయప్రభుత్వం

నిజంగా గనుక ఈ యుద్ధం ప్రజాస్వాతంత్ర్యరక్షణకోసం జరుగుతూన్నట్లయితే, భారతప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులను జాతీయప్రభుత్వంలో నెలకొల్పాలి. మెజారిటీ సర్కారు మెంటు వుంటే ప్రయోజనం లేదు సభలోవున్న అన్నిపక్షాలవారికి అందు ప్రాతినిధ్యం వుండాలి ఇందుకోసం భారతప్రభుత్వబట్టాన్ని మార్చనవసరం కూడా లేదు బ్రిటిషుప్రభుత్వానికి, తోడ్పడటానికి మేము సిద్ధంగానే వున్నాం. (వినండి వినండి) కాని దేశంకోసం ఏమిత్యాగం చెయ్యమన్నా సిద్ధమగటానికి, వెనుక ముందూ చూడకుండా రణరంగంలో పురికటానికి తగిన వాతావరణాన్ని ఏర్పరచేయి వారివైపే వుంది.

ఫైనాన్సుబిల్లు త్రోసిపారెయ్యాలి

భారం వహించేవారికే ఖర్చుచేసే అధికారం వుండాలి. భారాన్ని ఎత్తుకోవలసిందే ప్రజలు. వారి ప్రతినిధులకు వ్యయం చేసే అధికారంలేదు. అందువల్ల ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధి ఎవరైనా సరే ఈ ఆర్థికబిల్లును త్రోసిపారెయ్యాలిసిందే. మన శ్రమవహారాలను మనం చక్కబెట్టుకోవటానికి పనికి రాలేదు. కాని వారికి డబ్బును పూర్తిచేయటానికి మాత్రం మనం వారి ఏజంట్లుగా, పాలేళ్లలాగా పనిచెయ్యాలి! మీరు ప్రజలనుండి బలవంతంగా డబ్బుగుంజుతున్నారు. అందుకు మీకు మేము తోడ్పడితే సహకారం చేశామంటారు (నవ్వు) అంతకన్న మేమేమి చేయగలం చేసుకోవటం మేలు. ఇప్పుడు వస్తూన్న సహకారం ప్రజలు మనపారా దేస్తున్నదని నిజంగ ప్రభుత్వంవారు అనుకుంటున్నారా? "మీ చిత్తం వచ్చినట్లు తెచ్చుకోటానికి నేనొక్కడనుంటి డబ్బు తెచ్చిఇస్తాను? అని ప్రతిభారతీయుడు అనుకుంటున్నాడు. ఇందువల్ల వచ్చే మేలు మాత్రం కాబట్టి బాధ్యతమీదా మీదేనని ప్రభుత్వసభ్యులు పైతం సమాధానం చెబుతారు భారతదేశం రక్షింపబడాలని నేను సర్వసభలా కోరుకున్నాను. ఖర్చు పెట్టే అధికారం, బాధ్యతలేకుండా డబ్బు తెచ్చిపెట్టడానికి నేను అంగీకరించతేను. ఇప్పుడు దేశభక్తి అనేది గగోశానన్నారు. అర్థం (నవ్వు) యుద్ధంవల్ల మన దేశానికేమో ఒకగెంటని ఖరేగా రన్నారు. యుద్ధానికి కారకులైన హిట్లరు ముసోలినీలు దీన్ని కాదనలేరు. ఇన్ని మేళ్లను మనకు తెచ్చిన ఈ యుద్ధం కార్యరంగపు ప్రయత్నాలవల్లే వచ్చిందని డా॥ భరేగా రనరుగదా (నవ్వు). ఈ యుద్ధంవల్ల ఎన్నో ప్రాణాలు పోయినయి. ప్రజలస్వేచ్ఛ, పౌరహక్కులు నాశనమైనయి మూలేండ్లక్రితం ఎంత అన్యాయంగా వున్నామో మనస్థితి అంతకు అధ్వాన్నమైపోయింది.

దేశభక్తులా? దేశద్రోహులా?

కార్యనిర్వాహకసభ్యుల దేశభక్తిని నేను శంకించను. దేశభక్తు లందరిని కార్యనిర్వాహక సభలోకి తీసుకోగలిగితేనే మనకి మేలు అమెరికాలో గొప్ప చెప్పుకున్నారు. తమతమ పార్టీల నడిపించి ఇల్లా వ్యవహరించినవారిని ఇంకా ఇండియాలోనుకు దేశభక్తులన్నారు గాని విలోపాదేశాల్లో ఎక్కడగాని కీలిని దేశద్రోహులనే అంటారు (నవ్వు)

సహకారం ఎవరిని అడిగారు?

భారతీయుల సహకారంకోసం సర్వవిధాలా ప్రయత్నించామని ప్రభుత్వసభ్యులన్నారు. లీగువారు మొదటనుంచీ స్నేహపూర్వకంగా వున్నామా చెలిమితో వారికి పనిలేకపోయింది. ఇక కాంగ్రెసు సహకారం గానే లేదనుకోండి. వారిపై మీరు దూషణల కురిపించారు. బహిష్కరించారు నిర్బంధించారు మిగతా పార్టీలున్నాయనిగాని, ప్రజల సహకారం తీసుకుంటామనిగానీ మీ తలంపులో లేనే లేదు. గంగిరెద్దుల్లా తలలూపేవారే మీకు కావలసింది. వారినే మీరు కోరి వరించారు. అందువల్ల మిగతావారి స్నేహంతో మీకు పని లేకపోయింది.

ఇష్టారకరాని కొయ్యలు

మిమ్మల్ని మేము విశ్వసించకపోతే-మీ నేతలే అందుకు కారణం. ఇందుకు 1941 గట్టోబరులో బర్మాగవర్నరు చెప్పిన మాటలే నాకు. "మన మాటలుగాని, మన ఉద్దేశ్యాలుగాని అక్కడివారు రెవ్వయూ విశ్వసించరు. మన పరిష్కారాలతో వారు విసిగిపోయారు.

మనపరిష్కారాలు కొరకరానికొయ్యలు అందుచేతనే మనమిత్రులూ శత్రులూగూడా మాటిని అర్థం చేసుకోలేక దిగ్భ్రమచెందారు? బ్రిటిషు సామ్రాజ్యంలో ప్రధానస్థానంలో వుండిన రాజ్యాంగవేత్త చెప్పినమాట విని. నిజంగా భారతసమస్యను పరిష్కరించ బూనకుంటే పిచ్చిపిచ్చి సూచనలు ప్రభుత్వంవారు చెయ్యకుండనే వుండేవారు

ప్రజాప్రభుత్వం వుంటే-

యుద్ధం ప్రారంభమైనప్పటినుంచీ ఖర్చు అనంతంగా పెరిగిపోయింది. ప్రజలు స్వేచ్ఛగా స్వచ్ఛంగా డబ్బుఇస్తున్నారని చెప్పటం బాధ్యతలేని ఈ ప్రభుత్వానికి చెల్లిపోయింది! ప్రజాప్రభుత్వం వున్నట్లయితే ప్రజలు ఇంతకుపదిరెట్లు సహకారం చెయ్యగలరు. మేము ఈ బిలును ఎదిరింపదలచాం భారతరక్షణకు డబ్బు ఇవ్వకపోవాలని మా సంకల్పం కాదు.

యుద్ధయత్నాలకు అడ్డుకోవాలనే ఆరాటంలేదు. ఇప్పటి ప్రభుత్వంలో మాకు విశ్వాసం లేకపోవటమే కారణం (హర్షధ్వనులు) ప్రజలకు బాధ్యత వహించకపోవటమే కాకుండా ప్రజల మొరలను పెడచెవిపెట్టి ప్రభుత్వంలో దేశంలో డబ్బు ఇస్తూ వచ్చినట్లు వాడుకోమని అధికారం ఇవ్వం

ధర్మవిజయం కాజాలదు

ఈ యుద్ధంలో మీరు నెగ్గితేనెగ్గవచ్చు మీది ధర్మవిజయం కాజాలదు. సత్యవిజయం అంతికన్న కాదు. పసుబలానికి విజయం చేకూరినట్లే అవుతుంది. మిత్రరాజ్యాలు సత్యంగా మానవకల్యాణాన్నే కాంక్షిస్తూంటే మా మాటను చెవినిపెట్టాలి. భారతప్రజల సుఖశ్రేయస్సాన్ని చేకూరవాలి అప్పుడే అది ధర్మవిజయం, సత్యవిజయం అని ప్రపంచానికి చాటుకోవటానికి హక్కు వుంటుంది.

ఆర్థికసభ్యుని జవాబు

ఆర్థికసభ్యుడు రెయిస్మన్ గారి క్రింద కితిగా సమాధానం చెప్పారు:—మాకలగేకరం లేని ప్రభుత్వానికి మేమెల్లా సరఫరా విస్తారుని దేశాయి లేయాలో ఆశ్చర్యంగా నిమర్శల సారాంశం. మీ యిన్నీశాం చిరకరమై మా యీ పాటను అంతం జేస్తుందనే నాశించవచ్చునా? ప్రతిష్టంభన పరిష్కారాని కిది పునాదిగా నేను భావిస్తాను మీ విశ్వాసానికి పాత్రమై ప్రభుత్వం మా స్థానాలను లక్ష్యమిస్తే మా కంటె సంతోషించేవారుండరు. మీరెలిమి యూజ్ఞాన్ సచ్చుట గారానని నాప్రార్థన. అధికచెలామణిని అరికట్టగానే, సంస్థానాలకుగూడా మీ దర్శనం వర్తించాలి. ఆదాయపుపన్ను వ్యవసాయ అదనపు పన్ను, ఇతర అదనపు పన్నులు గూడా వర్తించాలి ఇప్పటి ఆదాయాన్నుకు మూడింతలు పెరగాలి ఎల్లాంటి ఏర్పాట్లు అన్నీ చేస్తున్నట్లయి అధికచెలామణి అరికట్టవచ్చు. ఇండియాలోనే సహకారానికి పరిపాయింటుగా వస్తుకూపంలో

రష్యా యుద్ధం

1-వ పేజీ తరువాయి

రష్యాకు ఇచ్చియుండిరి. ఈ విధంగ తలవని తలంపుగ మార్షలు కొనోవు సేనలు జర్మను రక్షణలకు సమీపమైపుకు చేరుచున్నవి. ఈ ప్రాంతంలో జుకోవు సేనలు హంగరీకి వాపు కార్పేతియను పర్వత కనుమలను సమీపించుచున్న వనియు సర్వాటినుండి లోపుకు పోవు రైలుమార్గము త్వరలోనే చేదింపబడవచ్చునని యు తెలియుచున్నది.

మార్షలు కొనీవు సేనలు

ప్రుస్సనది సమీపించిన మార్షలు కొనీవు సేనలు నదిని దాటినవనియు, రుమేనియా రాజ్యంలో యుద్ధం ప్రారంభమైనదనియు వార్తలు ఏక్షణమునందైనను రావచ్చునని మాస్కో ఎదురుచూచుచున్నది. మార్షలు కొనీవుగారు 50 మైళ్లు ముందుకు ప్రుస్సనదిచేరి మరల విజృంభించుటకై తన సేనలను పునర్నిర్మించుకొనుచున్నట్లు తోచుచున్నది. ఉత్తరప్రుసియకున్న ప్రుస్సనదికి కొన్నిమైళ్ల దూరంలోవున్న బ్రూట్సాని నగరంవైపునకు వీరు దాడిజరిపి సర్వాటి నగరాన్ని జనుకకై ప్రుస్సనుండి చేర ప్రయత్నింపవచ్చును. ప్రుస్సనదిమధ్యభాగమున వున్న సేనలు రుమేనియాలోని జాస్సీనగరం వైపునకు దాడిసలుపవచ్చును.

నికోలేవు పరిసరములలో యుద్ధము

నికోలేవుప్రాంతాన రష్యాసేనలు నికోలేవునగరానికి ఉత్తరంగ 24 మైళ్ల దూరంలో వున్న నగరాన్ని స్వాధీనపరచుకొనినవనియు, నికోలేవునగర పరిసరములలో యుద్ధం జరుగుచున్నదనియు వార్తలు వచ్చినవి.

బ్రిటను అమెరికా రష్యాలు సహాయం చెయ్యలేకపోవచ్చు. అందువల్లనే ఈ ప్రతిపాదన నిల్వజాలదేర్పడింది. కర్తకులు బీదవారిని దోచుకోటంవల్లనే దేశంలో ఈ దుస్థితివచ్చింది. దాన్ని అరికట్టడమే మా బిల్లు సంకల్పం. బంగారు క్రియం విషయంలో బర్మా న్యాయ విచారణ సంఘాన్ని నియమిస్తే మేము అవలంబించే విధానమే సవ్యమైందని అంగీకరించి తీరుతారు: మా ఆర్థిక వ్యవహారాలు మిత్రపక్షాలవి అయినకాని మా రాష్ట్రాలు వుంటయి కాని మా రాష్ట్రాలు పారంలా వుండవు. దేశభద్రతను తలచుకుంటే కొత్త పన్నులభారం వింతకాదు. యుద్ధకాలంలో వచ్చిన కష్టాలన్నీ యెదుర్కొని మేము వ్యవహరిస్తూన్నామంటే ప్రతిపక్షంవారు మాకు కృతజ్ఞులుకటానికి బదులు కృశాజ్ఞత చూపకలసివుంది. (హర్షం)

బిల్లుపై ఓట్లు తీసుకోగా 58-55 ఓట్ల వ్యత్యాసంతో బిల్లు నిరాకరింపబడింది.

తిరిగి చర్చ

న్యూఢిల్లీ, మార్చి 28:

రాజప్రతినిధి సిఫారుసులతో పునరాలోచనకై భారత అసెంబ్లీకి పంపబడిన ఫైనాన్సు బిల్లుపై నేటిదినం ఉదయం కొద్ది కాలం మాత్రమే చర్చజరిగెను.

కొత్తరూపంతో ప్రతిపాదింపబడిన బిల్లులో 1 సవరణలు న్నవని అర్థికసభ్యుడు చెప్పెను. మొదటి సవరణ అచ్చు తప్పులకు సంబంధించినది. రెండు మూడు సవరణలు అదనపు లాభములపన్ను క్రింద చెల్లించు మొత్తములలో కొంతభాగం తిరుగా ఇచ్చుటకు సంబంధించిన వివరాలు. నాల్గవ సవరణ సూపరు టాక్సులేట్లకు సంబంధించినది.

దేశాయిగారి ఆక్షేపణ

బులాభాయి దేశాయిగారు బిల్లుపై పునరాలోచన జరుగవలయునను ఉపపాదనను 9 క్షేపిస్తూ ఇట్లు చెప్పిరి:—నిన్నటి సవరణే ఈ సభవారు ఒక్కవోటు భేదంతో ఈ బిల్లును నిరాకరించిరి. లెక్కప్రకారం ఒకవోటుమాత్రమే భేదమున్నను ప్రజాప్రతినిధుల సమ్మతులను మాత్రము లెక్కించిన 56 మంది ప్రతికూలంగాను 18 మంది మాత్రమే అనుకూలముగను సమ్మతులనిచ్చిరి. 18 మందిలో కూడ 10 మంది ఆంగ్లేయ సభ్యులు. వారిలో ఈ జేరుపు ప్రజాప్రతినిధులలో 57 మంది బిల్లుకు ప్రతికూలంగాను 8 మంది మాత్రమే అనుకూలంగాను సమ్మతులనొసగిరి. ఏమాత్రం సంబంధపడడానికి వీలులేనివిధంగ ప్రజాభిప్రాయం ఇంతస్పష్టంగ ప్రకటింపబడిన సమ్మతి మరల ఈ బిల్లు పునరాలోచనకై ఈ సభకు పంపబడుట విపరీతముగ నున్నది 7 దినములు సమగ్రమగు చర్చ జరిగినది ప్రజాప్రతినిధులు అందరు తమ ప్రతికూలత్వముగ కారణములను వివరపరచిరి.

నష్లిమెంబరీ గ్రాంటు నిరాకరణ

నిర్వర్తుచేయబడిన ఫైనాన్సు బిల్లును సభవారు నిరాకరించిరి. అనుకూలంగ 15 మంది ప్రతికూలంగ 56 మంది సమ్మతులు నొసగిరి.

పెర్మనెంటు గ్రాంటు కాన్సిడరేషన్ పిటిషనుకు సంబంధించిన నష్లిమెంటు గ్రాంటు కోరబడెను. ఈ గ్రాంటును కూడ సభవారు నిరాకరించిరి. ప్రతికూలంగ 55 మంది అనుకూలంగ 15 మంది సమ్మతులు నొసగిరి.

మూత్రవ్యాధి

ఒకిరోగి నిజమైన కథ

"అయ్యా, నేను డాక్టరును చూచిన రెండేండ్ల క్రితం వరకు చాలకాలం అమిత బాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యివి నాలక్షణాలు. ఒక డాక్టరు యిచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయాబెలిక్ గురించి న్యూఫౌండ్ రేడియోలో విని వెంటనే ఆ మందు తెప్పించాను.

మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయాబెలిన్‌వల్ల యిపుడు మంచి ఆరోగ్యం చేకూరింది. ప్రతిరోజు చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడే కనబడుటలేదు."(సం.) ఎఫ్. మిచెల్.

రోజూ మాకు యిటువంటివి అనేక జాబులు వస్తున్నవి. ఒకబుడ్డి వాడితూనుండి. దాని మహత్తును ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దదుకాణములోను కెమిస్టువద్దను దొరకుతుంది బుడ్డి వెల రు 5/-లు. లేదా దిగువ అడ్రెసుకు డ్రాఫ్ పి. పి. పి. గా తెప్పించుకోండి. పోస్టేజి ఉచితము.

DIAMELIN, P. B. No. 55, Delhi.

(కోరినవారికి పూర్తి వివరాలు పంపుతాము)

సోల్ ఏజంట్లు:

అప్పా అండ్ కో.,

చైనాబజారు, మద్రాసు.

నల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు చూచి మెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టుటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనియాసిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిపుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,

P. Box No. 875, Bombay.

చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-

సౌత్ ఇండియా ఏజన్సీలు:

117, ఆర్మీనియన్ వీధి,

మద్రాసు.



మదరాసు ధరలు

మదరాసు, మార్చి 28:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్టా గిర్దంగుంటు) క్రొత్తరకం పెషిన్‌పక్సు డిటో ఆఫీసువెల 73-4-0; 74-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి చెక్కు-రకం స్టాండులేదు ఎక్సుపెల్లర్ పేర్సలూక్సుతో నగల 175-0-0 పెంకాయనూనె 38 పౌను గల డబ్బా 1 కి 19-2-9; కొబ్బరికాయలు (పిలోగ రకం)1100 కి 130-0-0, 150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0, 105-0-0; అముదపు (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు నగ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 1 వ రకం 210-0-0

చక్కెర: కాన్పూరు 48-3-3, 49-8-3.

బంగారు, వెండి: వవరను 1-కి (దోకు దర) రు 50-8-0; వవరను 1కి(పెల్లరదర)50-10-0; పెట్లా బంగారు తులం 72-8-0; గొల్లు మూపాలు 1 కి 72-0-0; పీపువెండి తులము 100 కి (రెడి) 141-8-0; తులంవెండి 1 కి 1-7-0.

లోహపు మార్కెటు: ఇనుము కర్రుచీలలు 1" రు 1-4-0; 2" నుండి 3" పౌను 1 కి 1-0-0; 3" నుండి 6" పౌను 1-0-0; ఇనుము కొయ్య మరచీలలు మిరింగు 1 కి 2-12-0; 4-8-0 చేతపంపులు నెం.2 34-0-0 ఇంగ్లీషు. చేతపంపులు ఇండియను రకము 26-0-0; గొట్టునూతుల పంపులు $1\frac{1}{4}$" $1\frac{1}{2}$" 12-0-0. ఖరాయిల ఇత్తడిమూతలు $\frac{1}{2}$" 2-0-0. ఖరాయిల ఇత్తడిమూతలు $\frac{3}{4}$" 2-12-0 యం.యస్. ఉక్కు దరరపు పట్టెల (హూంట్రెడ్ వెయిటు) 25-0-0. 48-0-0; ఉక్కు యిసుకు కడ్డీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేకులు $\frac{1}{4}$" 25-0-0. $\frac{3}{8}$" 20 నుండి 25 $\frac{1}{2}$" 20నుండి 25; ఉక్కురేకులు 4"×2"×2" 13 రేకులవెల 50-0-0; మలామరేకు 26 బి.డబ్ల్యు.జి. 60-0-0, 24 బి.డబ్ల్యు.జి 45-0-0, 22 బి.డబ్ల్యు.జి. 55-0-0; మలాము తీగెలు 16 నుండి 18 వరకు 200-0-0. మలాము తీగెలు 20 నుండి 22 వరకు 300-0-0 350-0-0; యం. యస్. అడ్డగదియములు దరలు 1 పౌ $\frac{3}{4}$" 1-4-0; $\frac{3}{4}$" పైగ 1-0-0; ఇత్తడి నుండ్రని కడ్డీలు $\frac{3}{4}$" నుండి $\frac{1}{2}$" 2-13-0 యస్.బి. $\frac{1}{4}$" పైగ 2-14-0.

బొంబయి ధరలు

బొంబయి, మార్చి 28:—

ఒరిబ్రత్తి నిన్నసాయంత్రం నేటిమధ్యాహ్నం

హార్పివాలా	440-4 నుండి 440-8	437-0
కీ	447-8	444-8
జాలై	451-0	447 0
కెండి హాజరు	137 0	138-12
పెటెల్మెంబుబజారా	134-0	135-12
బంగారు హాజరు	71-5	72-4-0
పెటెల్మెంబుబజారా	71-6 6	72 4-0
కవరను	49-10	50 2

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, మార్చి 27:—

న్యూయార్కు ప్రత్తి: మే 20.88/20.89; జూలై 20 53/20 53; అక్టోబరు 20.06; డిసెంబరు 19.88/19.85 జనవరి 19.82/19 82 మార్చి 19.7/19.73 మిడ్లింగ్ హోజరు నేటెం (సరిక్షిర) 20 90 (పరిక్షర) 20-85

మేనెల జాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20 91
నేటి ముగింపు వెల	20 88

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు గ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవిమహిమచే ఫలితములు వ్రాసి మీ సీళ్లకవరుసహా పంపుటకు రు1/12/- సంవత్సర ఫలితం నెలవారీ రు 2.

సంపేత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

సన్నయౌషధము

ధాతుపుష్టికి, కామశక్తికి రసనసిలాజిత్తి యుక్తమైనదందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవనానందం కల్గించును. బిల్వా రు. 1.

మదనమంజరీఫార్మసీ, 184, వైగాలజాదా, మద్రాసు.

ఏలూరు:—రాఫస్ మెడికల్ స్టోర్సు.

రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు.

పాలకొల్లు:—బాంబే డేరింగు కంపెని.

భీమవరము:—మూసిపట్ల వాసుదేవరావు అండ్ కో.

బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కెమిస్టు అండు

తిరుపతి:—త్రివిలం మెడికల్ స్టోరు, గంగరోడ్

ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

ఇండియన్ బ్యాంక్,

లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిస్తాము దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సం॥ నకు	2%
4	,, ,,	$2\frac{1}{4}$%
5 & 6	,, ,,	$2\frac{1}{2}$%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలయ్యర్,

కార్యదర్శి.



శ్రీవాసా సూర్యనారాయణ శాస్త్రికి సన్మానం

రాజమహేంద్రవరము, మార్చి 25:

రాజమహేంద్రవర పౌరులపక్షమున నిన్న సాయంకాలము, రామకృష్ణ సేవాసమితిలో, శ్రీ విస్సా అప్పారావు పంతులుగారి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగ సభలో, శ్రీ వాసా సూర్యనారాయణశాస్త్రిగారికి సన్మానము ఒసంగబడెను.

కవిసార్వభౌమ శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారు శ్రీ సూర్యనారాయణ శాస్త్రుల్లవారిని ఆశీర్వదించిరి. శ్రీ శాస్త్రుల్లవారు సంస్కృతములో గొప్ప పండితులనియు, కవులనియు తెల్పిరి.

రాజమహేంద్రవర పౌరుల పక్షాన శ్రీ మద్దాలి వేంకటాచలం పంతులుగారు శ్రీ శాస్త్రిగారికి సన్మానపత్రము నొసంగిరి. సన్మానసంఘ అధ్యక్షులు శ్రీసేతి వెంకట్రామయ్యగారు శ్రీ శాస్త్రుల్లవారికి 150 రూపాయలును, విలువగల వస్త్రములను బహుమతిగా నిచ్చిరి.

శ్రీయుతులను పప్పు చమనయ్యశాస్త్రి తెలికిచర్ల సూర్యప్రకాశం, వేపా శ్రీరాం, అరవ అదినారాయణమూర్తి తల్లాపరుపుల కృష్ణమూర్తివాసు తీర్థులు, విశ్వనాథ నరసింహం తటవర్తి సీతారాంశాస్త్రి, సాలస బాపనయ్యగార్లు శ్రీ శాస్త్రులవారి పాండిత్యమును గురించియు, హేంయాసంఘమునకును, ఆంధ్రోద్యమమునకును చేసిన సేవలనుగురించియు ముచ్చటించిరి.

శ్రీవాసా సూర్యనారాయణశాస్త్రిగారు శ్రీ కాశీకాండము నాగేశ్వరరాయ చరితము, గురుదక్షిణ, కపాలీశ్వర విభూతి, మాతృపూజ మొదలగు సంస్కృత గ్రంథములను రచించిరి. కళింగదేశ వైశ్య శిఖామణులకు ఉపనయనాది సంస్కారములు గలవని శాస్త్రి కీర్త్యా రుజువుచేసిరి. భారతదేశమంతట పర్యటనము చేసి పండిత పరిషత్తులలో పాల్గొనిరి. ధర్మశాస్త్రమునందు గొప్ప పండితులూ. పల్లాకిమిడి ఆంధ్రదేశములో నుండవలెనా, ఉత్కళరాష్ట్రములో జేరవలెనా అను సమస్య బయలుదేరి నప్పుడు స్వబాధమును గోల్పోయి, మహారాజులను విసిగించి, కీ॥ శే॥ గిడుగు రామమూర్తి పంతులు శ్రీ గిడుగు సీతాపతి రావుపంతులుగార్లతో చేరి శ్రీ శాస్త్రుల్లవారు చాణక్యునివలె పరిచేసిరి. ఈపందర్భమున జయము చేకూరినందున పల్లాకిమిడిని విడనాడి రాజమహేంద్రవరము జేరి నాటినుండి ఇప్పటి భాషా పనిచేయుచున్నారు. శ్రీ సూర్యనారాయణ శాస్త్రిబుగారికి ఇప్పుడు 60 సంవత్సరములు నండినవి.

కోటంరాజు రామారావు గారికి సన్మానం

శ్రీ కోటంరాజు రామారావుగారు, నేమలు హెరాల్డు పత్రికా సంపాదకులు పత్రికారచన వృత్తియందు గత పాతికేండ్లు చేసిన సేవను మెచ్చుకొనుచు సింధురాష్ట్రపు పత్రికా రచయితలు 16 వ తేదీన వారి గౌరవార్థ మొక విందు గావించిరి. యీ విందుకు పటేళ్లపు మిలిటరీ ప్రచారపు ఉద్యోగులు కూడ వచ్చిరి.

డా॥ పోరాచందు బాల్యానిగారు డెయిలీ హెరాల్డు పత్రికా సంపాదకులు రామారావుగారికి స్వాగత మొసంగుచు, రామారావుగారు స్వాతంత్ర్య దీక్షగలవారనియు, నిస్పృహతిగా ప్రజాసేవకనియు, పేదకంవారి పక్షపాతిమనియు చెప్పిరి. వారు నంటివారు ఎక్కువమంది రచయితలున్నవో జాతీయోద్యమము యిట్టుండెడిది కాదనియు చెప్పిరి.

రామారావుగారు ప్రత్యుత్తర మొసంగుచు సుప్రసిద్ధులను సిందీలిరువురు పెద్దవాని, చిన్నవానిగార్ల ఆదరణచలనకరాలలో తమ పాతికేండ్లు క్రిందట యీమృత్తికందు ఎట్టు దీక్ష పైకొన్నదో తెలిపిరి. అప్పటినుండి తాను పరిగ్రహణ మొనరించి ఎక్కువ జ్ఞాన సముపార్జన చేసితినియు, బళ్లోట అణగియుండక ప్రతికారచయితలు స్వేచ్ఛ పడగల కాదనియు చెప్పిరి. ఈ దేశంలో జాతీయోద్యమంతో పత్రికారచన చేయు చేయు కలపలేదని విచారించిరి. పత్రికా నిర్వహణం వ్యాపారంగా మారి, కృత్రిమ గౌరవమును జూపనిచింది. అప్పటికి పత్రికలలో పనిచేసేవారికి యజమానులు సరిగా చూడకనగిన పేతజాలిద్వేష యుద్ధగ్రాలన్ని సర్జరీ మీ లైసుమునగారితో పంచుకొనుచున్నారనిరి. పత్రికారచయితలు కష్టించి శ్రద్ధతో పనిచేయాలనిరి. సేమనలు హెరాల్డు పత్రిక యజమానులు (పండిత నెహ్రూ మున్నగువారు) తమకు జాతీయ వాంఛనా బాహుగ ప్రతిఫలింపజేసి త్యాగంచేయుటకు సర్వ స్వాతంత్ర్య మిచ్చిరని తెలిపిరి.

యూరల్పారు

ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో తెనాలి తాలూకా యూరల్పారు గ్రామంలో పెద్దనుడు పోటీ పందెములు జరుగును. పందెములలో మామూలు బహుమానాలు అనుసరింపబడును. ఫైనల్సులో గెలిచినవారికి 6 మెడికప్పులు, రన్నర్స్ అపుకు గూడా కప్పులు, రెండు బాలియము మెడల్సులు కమిటీ వారు యిచ్చివారి కివ్వబడును.

కడపపోలీసుల అరెస్టు

రామానిశవపరీక్ష

మార్చి 26: లోగడ ప్రకటింపబడిన పోలీసుల అరెస్టు వార్తవివరాలు ఇప్పుడు తెలియవచ్చినవి. కలెక్టరు కెట్టూరుగారు హత్యగావింపబడిన రాముని శవమును, తవ్వించి పరీక్షచేయవలసిందని ఉత్తరువులు చేసిరి. రా॥ తిమ్మారెడ్డిగారు శవపరీక్ష గావించి రిపోర్టును తయారుచేసినరని తెలియుచున్నది.

రాజంపేటవద్ద దెబ్బలాట

కడప, మార్చి 26:

గత 23 తేది సాయంకాలము 5-30 గంటలకు రాజంపేట రైల్వేస్టేషనుకును-బలిజపల్లె గ్రామమునకును మధ్యనుండు వార్లెక్సీషియల్ స్కూలుబాలురకు కొంత మంది గ్రామస్థులకును జరిగిన పోట్లాటలో బోయ యం. వెంకటసుబ్బన్న అనునతనికి తగిలినే గాయములవల్ల అతను మరణించెను. మరి 5 గురికి గాయములు తగిలెనని ఇప్పుడు చేరిన వార్తలవల్ల తెలియుచున్నది.

మధుర అగ్నిప్రమాదంలో 8 మరణములు

మధుర, మార్చి 27:

నిన్న మధుర నగరములో చెలరేగిన అగ్నిప్రమాదములో 2 స్త్రీలు, 5 గురు పిల్లలు మరణించి యుండిరి. ఒక్క కాలినందుకు స్థానిక ఎస్కిమును ఆసుపత్రిలో చేర్చుకనబడి యుండిన చిన్నస్వామి నాయుడు అను నతడు నేటి ఉదయము మరణించుటచే ఈ అగ్నిప్రమాదములో మొత్తం 8 మంది ప్రాణములు గోల్పోయిరి.

బళ్లారిలో ఉగాది

ఆంధ్ర కర్ణాటక మైత్రి

మార్చి 26: బళ్లారి ఆంధ్రసభ యాజమాన్యమున నిన్న స్థానిక వార్డుహాలులో జరిగిన ఉగాది సమావేశములో, అధ్యక్షత వహించిన శ్రీ రాయలసీమకేసరి సుమనూరు తిమ్మప్పగారు, ఆంధ్ర కర్ణాటకుల అంతఃకలహములకు తావివ్వక ఉభయుల వాంఛిత మగు భాషాప్రయుక్త రాష్ట్రసిద్ధికై అన్యోన్య సభ్యతతో ప్రయత్నింపవలెనని విజ్ఞప్తి కావించిరి.

ఆంధ్రకళామండలి

చెన్నపురి, మార్చి 26: నిన్న సాయంకాలం 'ఆంధ్రకళామండలి' ఉగాది ఉత్సవాలు తెలుగువారికి సంపాదకులు శ్రీయుత ఆకుండి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగాయి. గానం, భరతనాట్యం, "రామదాసు" నుండి జైలుసీను, మొదలైనవి ప్రదర్శింపబడ్డవి.

తిరుపతి పురపాలక సంఘము

తిరుపతి పురపాలక సంఘము, ఉపాధ్యక్షులు శ్రీ కె. హెచ్. అబ్దుల్ మజీద్, అధ్యక్షత క్రింద 22 వ తేదీ జరిగెను. అందులో మదరాసు గవర్నరుగారిని, వారి పతికిని, తిరుపతికి వచ్చునప్పుడు స్వాగత పత్రము యివ్వవలసినదనియు, దానికి కౌవలసిన యేర్పాట్లను చేయుటకు ఉపాధ్యక్షునికి అధికార మివ్వబడెను.

గత సమావేశములో గవర్నరు పతికి పత్రము చుట్టుకు తీర్మానించుటకు మరిచిపోయిరి. అప్పుడు పత్రమును తయారుచేయుటకు ఒక ఉపసంఘాన్ని నియమించారు. కాని ఆ ఉపసంఘము యింతవరకు సమావేశము కాలేదు. కనుక ఉపాధ్యక్షులు ఈ దినం సమావేశాన్ని ఏర్పరిచాడు.

మార్చి 31 వ తేదీ ఉదయము 10 గంటలకు తెనాలిలో శ్రీ గోపాలస్వామివారి దేవాలయ ఆవరణమున నుంబూరు మండల అర్చక మహాజనసంఘము, మహాజనసభ జరుగును.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

గుంటూరు

గుంటూరు శ్రీకృష్ణాశ్రమ హరిజనుల పారిశ్రామిక విద్యాసుందిరములో బల్లారి కర్టగు శ్రీ బి. భాస్కరరావుగారు కౌశిలము (చే పరిశ్రమ) ఉత్పత్తిదారుల సహకార సంఘపు ప్రారంభోత్సవము 25 వ తేదీ జరిపారు.

సహకారసంఘపు డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ నాగరత్నంజేవర శ్రీకృష్ణాశ్రమంలో నున్న కౌశిలపు పరిశ్రమను ఎక్కువ కాలాల ఉత్పత్తికిగాను సహకార సంఘముగా యేర్పాటు చేయబడ్డదని చెప్పారు.

శ్రీకృష్ణాశ్రమ కార్యదర్శి శ్రీయుత మద్ది వేంకట రంగయ్యగారు ఇంతవరకు శ్రీకృష్ణాశ్రమంలో నేర్పు కుటీర పరిశ్రమలు, వాటియొక్క అభివృద్ధినిగూర్చి చెప్పుచు, ప్రభుత్వము వారు ఈ పరిశ్రమలకు సర్వవిధముల సహాయముచేసినందున వారిని అభినందించిరి. శ్రీ భాస్కరరావు దంపతులు మానవ సంఘాభ్యుదయమునకు సర్వవిధముల తోడ్పడుచున్నారని చెప్పారు.

శ్రీ ఉప్పటూరి. పున్నారావుగారు ఈ కృష్ణాశ్రమ సంస్థ బాగుపడుటకు శ్రీ వద్ది వెంకటరంగయ్యగారి కౌశలములని యు చెప్పారు.

భాస్కరరావుగారు ఈ సంస్థ యిందే చక్కగా పనిచేయుచుండుట మిక్కిలి సంతోషదాయకమనియు, ఈ గృహ పరిశ్రమలకు కావలసి సహాయము ప్రభుత్వము వారు, తాము చేయగలమని వాగ్దానము చేసారు. ఈవిధముగాని "హిందుపురములో" శ్రీ కట్లూరి సుబ్బరావుగారి ప్రోత్సాహము వల్ల, తమ కృషివల్ల అన్నటకూడ సేవా సందిరము బాగుగా కొనసాగుచున్నదని చెప్పారు.

బెజవాడ

మార్చి 26: నిన్న సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయమునందు పి. శ్రీనివాసాచారిగారి అధ్యక్షతను ఉగాదిసభ జరిగెను. అందు కట్లూరి వెంకట సుబ్రహ్మణ్యదీక్షితులు, పింజల సుబ్రహ్మణ్యం మల్లెల శ్రీరామమూర్తి మల్లాది చంద్రశేఖరరావుగార్లు ఆంధ్రరాష్ట్ర అవశ్యకతను గురించి విపులముగా ముచ్చటించిరి.

ఈ మధ్యన ఫిబ్రవరినెలలో బెజవాడలో పొలిటికల్ కాన్ఫరెన్సుజరిపి ఆ సభకు అధ్యక్షత వహించినందులకు సుంకర సుబ్బారావుగారికి మూడుమాసములు శిక్ష, ఆ సభయందు పతాకోత్సవము జరిపినందులకు పొన్నబూరి రాధాకృష్ణ మూర్తిగారికి మూడుమాసములశిక్ష విధించుచూ బెజవాడ సబుకలెక్టరుగారు తీర్పుచెప్పిరి.

బందరు

శ్రీ కేతవరపు రామకృష్ణశాస్త్రిగారిని సన్మానించుటకు స్థానిక టవున్ హాలులో శ్రీ కొత్తి కృష్ణాచార్యులుగారి అధ్యక్షతను పురజనుల సభ జరిగింది. చిట్టా బాలకృష్ణశాస్త్రి, రాళ్లబండి సీతారామశాస్త్రి, మదమధ్యమరాజు, చిట్టా పురుషోత్తం, లేపాక ఉళ్ల రామచంద్రరావుగా ఉపన్యసించిరి. శ్రీ శాస్త్రిగారికి 116 రూపాయలు, సన్మానపత్రము, వస్త్రములు సమర్పింపబడినవి.

తుని

[illegible] మంచి జాడ్యము ఇప్పుడిప్పుడు ప్రారంభమైనది. తగిన నిధులతో కార్యక్రమమును వెంటనే ప్రారంభింపనున్న వ్యాప్తి నరకట్టుట కష్టమగునని ప్రజలు తలంచుచున్నారు.

ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లాలో పల్లెవిద్యాప్రగతికైన పాటుపడుటకు పీర్ మహమ్మద్ వస్తాదు వారికి సన్మానపత్రి మొదలుటకు ఏలూరు పురపాలకసంఘంవారు తీర్మానించారు.

తిరుపతి

తిరుమల వేంకటేశ్వర స్వాములవారి దేవాలయమునకు రెండవ గోపురద్వారమును ఏర్పరచు విషయమై దేవస్థానం కమిటీవారు మతి పలహారసంఘము అభిప్రాయమును కనుగొనుచున్నారు. రెండవ గోపురద్వారమును ఏర్పరచుట దేవునకు ప్రమాదకరమని అహోబిల మఠాధిపతిగారు తమ యభిప్రాయమును తెల్పినారట.

తిరుపతి: రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవం దేవస్థానం పాఠశాలయందు జయప్రదంగా జరుపబడింది.

'శ్రీ గణపతిస్'

జ్వరహరి

చలిజ్వరము, వంతుజ్వరము (మలేరియా) కట్టువరుసల సర్వజ్వరములకు, రెండు, మూడు డోసులకే తగ్గుచున్న ఔషధరాజము. వెల: 1 బౌన్సు వీసా 1-8 రు. 1/- వి. పి. చార్జీలు ప్రత్యేకము. ప్రతిపూటకి ఏడాట్లకావలెను. విరివిగా అమ్మకాలకు తగిలే ప్రాయోగము.

డాక్టరు పూర్ణల పాండ్యన్,

శ్రీ గణపతి ఔషధాలయము,

జేళ్లూరు, గుంటూరుజిల్లా. గ్రామం: చీరాల.

Times have changed!

TIME-KEEPERS in Shakespeare's Day & present day

రోజులు మారినవి

షేక్సుపియర్ నాటియొక్కయు నేటియొక్కయు గడియారాలు



ఎక్స్ట్రా "ఎఫ్"

18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీకేసు .... రు. 280

రెగ్యులర్ అరబిక్ లేక న్యూస్టయిల్‌డయల్ అదే ఖరీదు.



ఎక్స్ట్రా "హెచ్"

18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీకేసు .... రు. 345

వెస్టెండ్ వాచ్ కంపెనీ,

బొంబాయి — కలకత్తా.

రవాణాల ప్రతిబంధకంవల్ల ప్రకటించిన రకాలన్ని సప్లయి చేయలేకపోవచ్చు. ఐనా, సాధ్యమైనంతవరకు. స్టాకులో వున్నవాటినిలక్ష్యర్థ ప్రకారము పంపుతుంటాం.

West End Watch Co

Bombay — Calcutta

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు — రిజిస్టర్డు

నెం. 61228 రు — నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 చేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు చేసరిసైజు

కమలం1-కిరు. 1-4 కమలం 1-కి రు. 1

శాస్త్రపెట్టిన నగలు అర్థమ్ముబట్టి చేసి ఇవ్వబడును. ఖరీదుగూడ అర్థర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధికైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిసుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్: 4241

Grams: "UNIGEN"

పోస్టుబాక్సు: 1207.

కాగితం సప్లయి

కలకత్తా, మార్చి 23:

దేశంలో తగినంత కాగితాన్ని ప్రజల వాడకానికి అధికంగా విడుదలచేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని దినుసుతుల నియంత్రణ కంట్రోలర్ రామచంద్రగారు నేడు బెంగాల్ నేషనల్ కామర్స్ ఛేంబర్ సభ్యులను కలుసుకున్న సందర్భంలో ప్రకటించారు.

మీ కేశములను కాపాడుకునే సాధనము

మీ కేశాలను కాపాడుకునే సాధనం మీ చేతుల్లోనే వున్నది...అది ఎంతో సులభం, మీ కేశ సౌందర్యాన్ని కాపాడుకొనేటందుకు యెంతో సహాయకారిగా నుండును.

... ఒక్క సీసా

కామిని యామాసె (రిజిస్టర్డు) అంతపని చేస్తుంది...మరపునకు రాదు...దాని అపూర్వమైన సువాసన దాని పేరు వలె శోభాయమానంగా వుంటుంది. ప్రతి నోట అన్నబడును. సోల్ ఏజంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2 No B

ఐ. సి. యస్. ఉద్యోగి తొలగింపు ఉత్తర్వు

చెల్లనే దని లాహోరు హైకోర్టులో నిర్ణయం

లాహోరు, మార్చి 27:

ఐ. సి. యస్. ఉద్యోగి సెషన్స్‌జడ్జి (పంజాబ్) ఐ. ఎమ్. లాల్‌గారిని ఉద్యోగంలోనుండి తొలగించడం అక్రమమనీ, చట్టరీత్యా రద్దనీ, తొలగింపు ఉత్తర్వు అమలు జరగడానికి అవకాశం లేదనీ, అందుచేత ఆ ఉత్తర్వు రద్దయినట్లు భావించవలసినదనీ నేడు లాహోర్ హైకోర్టులో న్యాయమూర్తులు అబ్దుల్‌రషీద్, దివాన్ చమన్‌లాల్‌గారలు తీర్మానించారు. ఈ కేసు ఫెడరల్ కోర్టు అపీలుకు వెళ్లదగినదని వారు అభిప్రాయపడినారు. ఇండియా గవర్నమెంట్ చట్టరీతిని అన్వయింపజేయడంలో గల ముఖ్యమైన న్యాయశాస్త్ర సమస్యలు అనేకం ఈ కేసులో ఇమిడివున్నవని న్యాయమూర్తులు చెప్పిరి.

పంజాబ్ కమిషనర్ డ్రేక్‌గారు లాల్‌గారి నడత విషయమై విచారణచేసిన దరిమిలాన లాల్‌గారిని ఉద్యోగంనుండి తొలగించడమైనది.

అందుమీదట, ఆ తొలగింపు ఉత్తర్వు అక్రమమైనదనీ తాను ఇంకను ఐ. సి. ఎస్. శాఖకు చెందినవాడేనీ లాల్‌గారు ఇండియా మంత్రి ప్రతివాదిగా చూపి దావా వేశారు. ఆ ఉత్తర్వు సాధారణప్రభుత్వోద్యోగ కార్యక్రమానుగుణంగా జరిగింది కాదనీ, అందుచేత అది చెల్లనేరదనీ లాల్‌గారి వాదం.

హైకోర్టులో వాదిపరంగానే డిక్రీ ఇచ్చారు.

పొన్నూరు

పొన్నూరు- గుంటూరు, పొన్నూరు-రేపల్లె, పొన్నూరు- చీరాల బస్‌లవారు ప్రభుత్వమువారి ఉత్తర్వుప్రకారం బస్‌రేట్లు తగ్గించిరి మైలుకు 0-0-6 చొప్పున కనూలు చేయుచున్నారు.

లోడింగు ఇనస్పెక్టరు అరెస్టు

ఏలూరు, మార్చి 27:

పోలీసు సూపరింటెండెంటను రావుసాహెబు కృష్ణయ్యశెట్టిగారును, సబ్ డివిజనల్ మేజస్ట్రేటను రావుసాహెబు భీ పాపరాజు పంతులుగారును నిన్న ఏలూరులు వెళ్ళి, కైకరం మిల్లుమజూనినుండి రూ 100 లంచము పుచ్చుకొనెను అనుమానముపై లోడింగు ఇనస్పెక్టరు గజవల్లి రామనరసింహారావును దేర. నిబంధనల ననుసరించి అరెస్టుచేసిరి. స్వ. వి.

'నేను వార్తలను సెన్సార్ చేయించలేదు'

డ్యూయీకి కార్డెల్‌హల్ సమాధానం

వాషింగ్‌టన్, మార్చి 28:

బ్రిటిషు రాజకీయ సెన్సార్ అధికారులను తమ బ్రతిమాలుకుని అమెరికా పత్రికలకు వార్తలు రాకుండా చేసినమాట సర్వాబద్ధమని నేడు కార్డెల్‌హల్ ప్రకటించెను

న్యూయార్క్ నగరంలో ఒక సభలో ప్రసంగిస్తూ పత్రికా వారంనాడు తామస్ డ్యూయీ కార్డెల్ హల్‌మీద పై నిందను వేసెను.

"నా జీవితమంతా స్వతంత్ర పత్రికా వ్యాపారం కోసం పోరాడినాను. మిత్రరాజ్యములలో ప్రజల స్వతంత్ర అభిప్రాయములను తెలుసుకొనడం మంచిదని నేను ఈడెనుకు తెలియజేసితిని. సెన్సార్ వదంతులు బయలుదేరగానే నేనాపని జేసితిని" అని కార్డెల్‌హల్ చెప్పెను.

తన అభిప్రాయం బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్ అంగీకరించెనని కూడా ఆయన తెలియజేసెను.

అడ్డిరాట్టి దీవులు

రెండు క్రొత్తదీవులను మిత్రసేనలు ఆక్రమించెను

వాషింగ్టన్, మార్చి 27:—

అడ్మిరాల్టి దీవులలో అమో, న్డ్రోవా అను రెండు క్రొత్తదీవులను మిత్రసేనలు ఆక్రమించుకొనెను.

అడ్మిరాల్టి ద్వీపావళిలో రాంబుట్యో దీవియందలి లెంకా అను గ్రామముమీద మిత్రనావలు ఫిరంగులు ప్రయోగించెను. అచ్చటి మిత్రకాల్బలాలు శత్రుశ్రేణిమీద హఠాత్తుగా దాడి చేసెను. న్యూ బ్రిటెన్‌లో రబాలు ప్రాంతమున మిత్రవిమానాలు 70 టన్నులకు పైగా బాంబులు వర్షించి పెద్ద నుంటలు లేపెను.

న్యూగినీలో జేవెన్ ప్రాంతంమీద జరిగిన విమానదాడివల్ల శత్రువుకు అపారనష్టం కలిగెను. ఒక శత్రువిమానం నాశనమైనది. రాయిటరు

రోమును రణరంగముగా చేయవద్దు

మతగురువుల విజ్ఞప్తి

మెల్బోర్న్, మార్చి 27:

చరిత్రాత్మక పట్టణాలను ధ్వంసం చేయుట, అనవసరముగా సివిలియను ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించుట భగవాన్ని అసమ్మతి తెలుపుతూ రోమును రణరంగముగా చేయవద్దని ఆస్ట్రేలియా క్రైస్తవ మతగురువు లెల్లరూ మిత్రదేశాల నాయకులకును శత్రుదేశాల నాయకులకును ఒక విజ్ఞప్తిని నేడు ప్రకటించియున్నారు. రాయిటరు.

సోఫియాలోని రష్యా రాయబారి మాస్కో ప్రయాణం

అంకారా, మార్చి 27:

సోఫియాలోని రష్యా రాయబారి పెళ్ళుమంటి బల్గేరియా నాయకులతోను కొంతకాలంక్రితం బల్గేరియా విదేశాంగమంత్రిగ నుండిన అటానాస్ బుర్కారుగారితోను సంభాషణలు జరిపి ఇటీవలనే మాస్కోకు ప్రయాణమైపోయిరి- ఈ ప్రయాణానికి ఇచ్చటి రాజకీయవర్గములు అధికమునప్రాముఖ్యమిచ్చుచున్నవి.

ఇటీవల బల్గేరియాలో జర్మనుసేనల సంఖ్య అధికం చేయబడలేదనియు, దేశంలో జర్మని అధికారుల కంట్రోలుకూడ అధికంకాలేదనియు, తప్పనిసరి ఏర్పడినప్పుడే జర్మనులు బల్గేరియా ఆక్రమణమునకు పూనుకొనెదరనియు సోఫియానుండి ఇచ్చటికివచ్చినవారు అభిప్రాయం తెలుపుచున్నారు.

బల్గేరియాలోని సోవియట్ మంత్రి

ఇస్తాంబుల్, మార్చి 27:

బల్గేరియాలోని సోవియట్ మంత్రి రష్యా ప్రభుత్వి ముఖ్యులతో చర్చల కొఱకై మాస్కో వెళ్ళుచున్నాడని విజయజ్ఞుల వర్గములు రూఢిగా తెలుపుచున్నవి.

మార్గ మధ్యంలో ఆయన ప్రస్తుతం ఈ నగరంలో వున్నాడు.

మధ్య ప్రాచ్య భారత సైనికులకు సెలవు

స్టేట్ కౌన్సిలు ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, మార్చి 27:

యుద్ధం ప్రారంభమైనప్పుడు ఇండియన్ సిగ్నల్ కోరుదళమందలి మొత్తం ఆఫీసర్ల సంఖ్యలో 100 కి 64 వంతులుగా నుండిన ఇండియన్ కమిషన్డు ఆఫీసర్ల సంఖ్య పెరిగినది అని స్టేట్ కౌన్సిలులో ఒక ప్రశ్నకు ప్రశ్నోత్తర మొసంగుచు సర్వసేనాధిపతి చెప్పెను.

మధ్యప్రాచ్య సైనికులకు సెలవు

పండిత కుంజ్రూ గారడిగిన మరి యొక ప్రశ్నకు ప్రశ్నోత్తర మొసంగుచు సర్వసేనాధిపతి యిట్లు చెప్పెను: —

మధ్యప్రాచ్యమునందున్న భారత సైనికులలో చాలమంది భారతదేశము తిరిగి వచ్చుటకై సెలవుపుచ్చుకొన ఆత్రపడుచున్నారని నేను బాగుగా నెఱుంగుదును. సెలవిచ్చు సమస్య రవాణా సంకోపరిస్థితులపై నాధారపడియుండును. ఇందు విషయమై ఇండియా మంత్రికి విజ్ఞాపనలు గావింపబడెను. ఆయన యీ విషయమును జరూరుగా విచారించుచున్నాడు. రెండేండ్లకుపైగా ఖండాంతరములలో నున్న ఆఫీసర్లు సాధారణ సైనికులు సెలవుకు గాను పెట్టు దరఖాస్తు లెల్లప్పుడు సానుభూతితో విచారింపబడుచున్నవి సెలవు మంజూరైన యెడల, యితరులకంటె వారిని ముందుగా భారతదేశము చేర్చు విషయ మాలోచింపబడుచున్నది. 1943 సం॥ ఆగస్టులగాయము దాదాపు 30 వేలమంది భారతదేశమునకు తిరిగివచ్చిరి.

సైనాన్సు బిల్లు

29 తేదీలోగా ఎసెంబ్లీ సభవారు సైనాన్సు బిల్లును ఆమోదించిన యెడల ఆ నాడు సభవారు సైనాన్సు బిల్లుపై చర్చ జరిపెదరనియు, లేనిచో యిదివరకు యేర్పాట్లనుసరించి అనధికార కార్యక్రమమును నిర్వర్తించెదననియు అగ్యాతుడు ప్రకటించెను. సభ మార్చి 29 తేదీవరకు వాయిదా పడినది. అ. ప్రె.

"మమ్ముకూడా జైలులో నుంచండి"

డా॥ ఖానుసాహెబుగారి ప్రకటన

పిషావరు, మార్చి 25:

డాక్టరు ఖానుసాహెబుగారు సరిహద్దు రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ నాయకులు తమ పార్టీ శాసనసభకు హాజరు కాకపోవడం గూర్చి యిట్లు ప్రకటించిరి:

సరిహద్దు రాష్ట్రంలో మంత్రివర్గం పునరుద్ధరింపబడిన పిమ్మట గత ఆగస్టులో ఒకమారు యీసెలవులో నొకమారు శాసనసభా సమావేశములు జరిగెను. 2 స్థానాలు కాంగ్రెసుపార్టీ హాజరుకాలేదు. బలంలేని అల్పసంఖ్యా పార్టీ మంత్రివర్గము నేర్పరచుటకు నిరసనం తెల్పి మేము హాజరుకాలేదు. 10 నెలలయినా మంత్రివర్గపక్షం సంఖ్యపెరగలేదు. 60 మంది సభ్యులలో అధ్యక్షుడు కాకమిగిలిన 59 లో మంత్రివర్గము వారు 22, కాంగ్రెసు పార్టీవారు 27 గురు గలరు. కాంగ్రెస్ వారిలో 10 మందిని నిర్బంధమునందుంచిరి ఇతర రాజకీయ ఖైదీలను పెక్కండ్రను విడుదల చేసినను, శాసనసభ్యులను విడువలేదు. బయటనున్న మాకన్న వారు ప్రజాశాంతికి ఎక్కువ ప్రమాదకరమయిన వారగుదురు. వారి నిర్బంధంతో తమకేమి సంబంధంలేదని కేంద్ర ప్రభుత్వంవారు చెప్పియుండిరి. కావున వారిని విడచినచో తమ పదవులకు స్వస్తిచెప్పుదురనే మంత్రివర్గంవారు వారిని విడుచుటలేదు. కావున వారినైనా విడువాలి, మాపార్టీలో యితర సభ్యులనైనా జెయిలులో నుంచాలని నేను కోరుచున్నాను.

ఈ మంత్రివర్గం కేవలం యితర దేశాలను సంతృప్తిపరచుటకు బ్రిటిషు సామ్రాజ్యవాదులు స్థాపించిన మంత్రివర్గాన్ని మేము సమర్థించము. మాసభ్యులు బయటకు వచ్చినాక ఒక్కరోజుకూడ యీ మంత్రివర్గం నిలవలేదు. అవకాశం దొరగ్గానే విశ్వాస రాహిత్య తీర్మానం గావింతుము.

పత్రికలకు ఆంక్షలు

కలకత్తా, మార్చి 25:

"నవయుగ" మను దేశభాషా దినపత్రికలో బెంగాలు ఆహారసమస్యనుగూర్చి ప్రకటించు వార్తలు విమర్శలు అన్నియు ముందుగ అధికారులకు చూపంది ప్రకటింపరాదని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి.

మధ్యరాష్ట్రములో రాష్ట్రీయ పత్రికాధిపతులు సంఘమును సంప్రదించకుండా నాగపూరు టైమ్సు పత్రికపై ప్రభుత్వంవారు ఉత్తరువు చేయుట, బొంబాయి ఒడంబడికకు విరుద్ధమని రాష్ట్రీయ పత్రికా సంపాదకుల సంఘంవారు తీర్మానించిరి.

ఆస్ట్రేలియాలో భారతీయులు

నియమనియమాలను గూర్చి హైకమిషనరు లేఖవుట

న్యూఢిల్లీ, మార్చి 27:

ఇండియాలో ఆస్ట్రేలియా హైకమిషనరుగ క్రొత్తగ నియమింపబడినవారు ఇనాముగూడుగారు నేడు పత్రికావిలేఖరులు సభయందు మాట్లాడుచు ఇండియా ఆస్ట్రేలియాల మధ్య స్నేహభావం పెంపొందుటకు తోడ్పడెదనని చెప్పిరి పరిపాలకు ప్రాంతాలతో సంబంధమున్న ప్రభుత్వ కేంద్రాలన్నింటియందు ఆస్ట్రేలియా ప్రభుత్వం స్వతంత్ర ప్రతినిధులను నియమించుచున్నదనిరి.

భారత రాజకీయ పరిస్థితులను ఆస్ట్రేలియా శ్రద్ధగ పరికించుచున్నదనియు, భారతీయులు తమ సమస్యలన్నింటిని సంతృప్తికరంగా పరిష్కరించుకుంటారని ఆశించుచున్నామని సర్ ఇనాముగూడు తెలిపిరి. బ్రిటిషు సామ్రాజ్య కూటంలో సోదర అధినివేశ రాజ్యంగా నుండుటకు త్వరలో ఇండియా కోరబడునని.

యుద్ధం ముగియగానే తిరిగి ఇండియా ఆస్ట్రేలియాల మధ్య వర్తక వ్యాపారం పెంపొందవచ్చును 1942-43 లో యుద్ధావసరములనుబట్టి జరిగిన సివిలు వ్యాపారంలో ఇండియానుండి ఆస్ట్రేలియాకు రూ 16 కోట్ల విలువగల సరకు కొనగా, ఆస్ట్రేలియానుండి ఇండియా రూ 8 1/3 కోట్ల విలువగల సామానే కొన్నదనిరి.

ఆస్ట్రేలియాలో భారతీయులు

అచటి భారతీయులనుగూర్చి ప్రస్తావింపగా, ఆస్ట్రేలియాలో సుమారు 2000 మంది భారతీయులు గలరనియు, వారికి ఓటింగు హక్కులు యితర సదుపాయాలన్నియున్నవనియు, స్వయంపోషకులుగా నుండాలనే మరతుపైనే ఆస్ట్రేలియాకు రానివ్వబడుచున్నారనియు తెలిపిరి ఆస్ట్రేలియాలో శ్వేతవర్ణ పక్షపాతం ఉందనుకోడం, ఉన్న నియమాలను అతిశయోక్తులు చెప్పుటవలన కలిగిన భయమనిరి. 250 పౌనులు దగ్గర లేనివారిని ఆ దేశానికి రానివ్వరనియు, అచట నొకజీవితప్రమాణం అనుసరింపబడుచున్నదనియు, దాన్ని తగ్గించుట కష్టపడ రనియు తెలిపిరి. ఇమిగ్రేషను నియమాలు యిప్పట్లో మారతాయని చెప్పలేననిరి. క్రొత్తగ వచ్చేవారందరు డిక్టేషనుపరీక్ష ప్యాసుకావాలనిరి

కేప్‌టవున్ భారతీయ సంఘం

కేప్‌టవున్, మార్చి 28:—

దక్షిణాఫ్రికాలో నిబంధనల నతిక్రమించి నమింపబడిన భారతీయులభార్యలను, చిన్న బిడ్డలను దేశంలోకి రానివ్వవలసిందనీ, ముసుపటి నిర్ణయాన్ని దేశీయమంత్రి పునర్విచారించవలెననీ కేప్‌టవున్ ఇండియన్ అసోసియేషను ప్రధానమహాసభలో తీర్మానించారు. దేశంలో అన్ని ప్రాంతాలకు ప్రయాణస్వేచ్ఛ భారతీయులకు వుండవలెననీ, అంటుకు గల ఆటంకముల నన్నిటినీ తొలగించవలెననీ కూడా సభలో తీర్మానించారు.

పని వేగం అయ్యేనిమిత్తం యూరపియన్ నేతకులను పోస్టుజవానులుగా, గుమాస్తాలుగా, తంతివార్తాహరులుగా నియోగించవలసిందని సభలో మరొకతీర్మానం ఆమోదించారు.

ఇండియా-దక్షిణాఫ్రికా వ్యాపారం

ఆర్థికమంత్రి ప్రకటన

కేప్‌టవున్, మార్చి 28:

ఇండియానుండి గత రెండేండ్లగా 1 కోటి 50 లక్షల స్టెర్లింగు విలువగల సరకులు దక్షిణాఫ్రికాకు దిగుమతి అయినవని నేడు ఆర్థికమంత్రి వాటర్సన్ ప్రకటించెను. రూపాయకు 18 పెన్నీల వంతున మారకం. లండనుద్వారా, ఇండియాకు నేరుగా సరకుల విలువ చెల్లించడమైనది.

బ్రిటన్‌లో ప్రయాణీకుల రైళ్ల నిల్పుదల

రెండవరంగం మూలాన

లండను, మార్చి 27.

బ్రిటనులో రెండవరంగం మూలాన ఏతేణాన్నైనా ప్రయాణికుల రైలుబండ్లు ఆగిపోవచ్చును. రైళ్లన్నీ మిలిటరీకే వినియోగం కావచ్చును. కనుక ప్రయాణీకులకు ఒక రైలుబండికూడా లేకపోవచ్చును.

రైలుబండ్లను ప్రయాణీకులకు నిరుపయోగంచేసే ముందు హెచ్చరికజేయుచుండును. రెండవరంగానికి సన్నాహాలు కడపటిదశలో వున్నపుడు అవిధంగా జరుగవచ్చును.

దీన్ని మీరు చదవాలి! ముఖ్యమైన ప్రకటన!

ఇది లక్షలాదిప్రజలకు సహాయపడుతుంది

సౌఖ్యము, ధాతుపుష్టి, బలము, ఆరోగ్యములకు

పురుష్ యౌవనమాత్రలు 21 రోజులకు రు. 4—0—0.

పైపూతకు తైలము 21 రోజులకు రు. 4—8—0.

కేవలం జన్మనల్ల కలిగిందిగాక మధ్య వచ్చిన సమస్తమైన నరాలబలహీనతకు యీమందులు పనిచేయును.

గ్యారంటీ చికిత్స: —ఈమందు పని చేయకపోతే, ఆవిధంగా ప్రమాణం మీద తెలిపినట్లు డబ్బు పూర్తిగా వాపసుచేస్తాం.

ముఖ్యమైన నోటీసు: —కేవల బలహీనత గలవారికి మాత్రమే యీమందు పనిచేస్తుంది. గనేరియా మొదలైన సుఖసంక్రమవ్యాధులకు మంచిగుణ మిస్తుంది. అది శుద్ధమైన దాక్షిణాత్యాన్ని పట్టిస్తుంది.

పారసులకు మాదగ్గనున్న మేండొలాది ప్రశంసాపత్రాలలో కొన్ని యిచట చూపబడినవి.

(1) మేనేజరు, మైసూరాన్, మద్రాసు:—"బొటాలాలో దరూల్ షుఫా గోలియన్ ఆఫీసు చూచాను. మానవక్షేమంకోసం యీసంస్థ చేస్తున్న పనికి చాల సంతోషించాను. దయ్యికిపైగావున్న ప్రశంసాపత్రాలను నేను చూచాను"

(2) కేప్టెన్ బి. హెచ్. బార్డ్, ఎం డి కిఎస్, ఐ ఎం. ఎస్. రాణాఘట్ నుండి.—సంసారసుఖము అనుభవింపలేనివారికి దీనిని నేను శిఫారసుచేస్తున్నాను. ఇది యిలెక్ట్రిసిటివలె పనిచేస్తుంది. నారోగులకు యెన్నో విదేశమందులు వాడాముగాని ప్రయోజనం లేకపోయింది. దేశీయమందుల్లో నాకు నమ్మకం లేకపోయినా యీమందు మహాత్మ్యం కస్పుకొనకతీరదు"

(3) డాక్టర్ కెనియల్ కరుపాసామి కంగుంబరి. "ఈమందు నాకోగులకు బాగా పనిచేసింది పుంస్త్వహీనతకు, అకాలవృద్ధాప్యానికి, బలహీనతకు, యెంతో వయస్సుగలవారికిగూడ తిప్పక గుణమిస్తుంది."

(4) డాక్టర్ బి సాంబమూర్తి, ఎల్. ఎం. పి (రిటైర్డు) చెజర్లా.—"ఇంద్రియస్థలనము మొదలైనవ్యాధులు గలవారికి యీమందు వాడాను. దివ్యంగా గుణం యిస్తుంది."

(5) హకీం, వైద్, పండిత్ ఏ. డి. శర్మ, బిలాస్:—"యౌవనశోక్రేశంవల్ల ఆరోగ్యం చెడగొట్టుకొన్నవారి కిది వరప్రసాదం దీనితో సమానమయినది ప్రపంచంలో లేదు. దాన్ని యేరుసువులోనైనా వాడవచ్చును."

ఆర్డర్లు దిగువ అడ్రెసుకు యింగ్లీషులో వ్రాయుము:

The Manager, DARUL SHAFA GOLIAN (Regd.) (A. P.)
P. O. Batala, PUNJAB.

ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్క శ్రేష్ఠమైన గుణమును ఎరుగుదురు అది బిడ్డలను కాపాడుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

W. WOODWARD, LTD. LONDON, ENGLAND.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును నమస్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

గ్యారంటీ చికిత్స

రెడ్డి అండ్ కో.,

గోపాలపురం, తూ॥ గోదావరి.

సరాజిమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madraas.

ఒంగోలు, అఖిలభారతమండల పశుప్రదర్శనములు

పారిశ్రామిక, వ్యావసాయక ప్రదర్శనములు

10-4-44 నుండి 14-4-44 వరకు

ప్రారంభకులు: ఆనరబుల్ ఎస్. వి. రామమూర్తిగారు, ఐ.సి.ఎస్, సి. ఐ. యి, గవర్నరుగారి అడ్వైజరు.

అధ్యక్షులు: బి. రామచంద్రారెడ్డిగారు, బి. ఏ, సి బి. యి

బహుమతులుపంచునది: శ్రీశ్రీశ్రీ వై. శివరామప్రసాద్ బహదూర్ వారు, జమీందార్ ఆఫ్ చల్లపల్లి.

ప్రదర్శనపశుప్రవేశములు 10—4—44 మధ్యాహ్నంతో ముగియును.

స్టాల్సుకు, వివరములకు వెంటనే వ్రాసికొనుడు.

Tel "CATTLE" Ongole కార్యదర్శి.

బెంగుళూరు ప్రావిడెంట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్, లిమిటెడ్.

హెడ్డాఫీసు: "ఏషియాటిక్ బిల్డింగ్సు" బెంగుళూరు సిటీ.

మైసూరుసంస్థానములో మిక్కిలి యభివృద్ధి జెందుచున్న ప్రావిడెంటు ఆఫీసు ఈ గడ్డురోజులలోగూడ కంపెనీ

పది లక్షలకు పైగా వ్యాపారము జరిపియున్నది

ఇదివరకే 2,200 మంది పాలిసీహోల్డర్లు లాభములను పొందుచున్నారు

జీవితనిధి సుమారు 60% హెచ్చినది. హెచ్చినవ్యాపారము 100%

మంచి పలుకుబడిగల ధనవంతులు డైరెక్టర్లుగా నున్నారు

ఏజంట్లకు వంశపారంపర్యముగా కమీషను యివ్వబడును.

కావలెను

నెలకు రు 30/-ల జీతము రు 15/-ల అలవెన్సుపైన దత్తమండలములు మినహా ఆంధ్రజిల్లాలలోని, ప్రతి తాలూకాకును, హైదరాబాదు సంస్థానమునకును తాలూకాయేజంట్లు కావలెను.

వివరములకు వ్రాసికనుగొనుడు.

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు: లాహోర్.

నమ్మకము పుట్టించే అంకెలు

క్రొత్త వ్యాపారము 2 కోట్ల 29 లక్షలకు పైగా.

(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)

అమలులో నున్న వ్యాపారం	10-1/4	కోట్లు	పైగా
మొత్తం ఆస్తులు	,,	2-1/2	,,
జీవిత ఫండ్	,,	2-1/3	,,

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.

మా ఎక్స్‌ప్రెస్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.

సి. ఆర్. శేషగిరి, ఎం. ఏ., బ్రాంచి మేనేజరు.

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

1, కెథెడ్రల్ రోడ్, కెథెడ్రల్ పోస్టు, మదరాసు.